VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 4 సంచిక: 334, పేజీలు - 08
ఆదివారం, ఏప్రిల్ 27, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



- రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పంటల బీమా అమలు
- యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు
- మహిళా సాధికారతకు ప్రాధాన్యం, కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం
- విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత

## 'తెలంగాణ రైజింగ్'
# బ్రాండ్ అంబాసిడర్లు మీరే

### - తెలంగాణ ప్రగతిపై సీఎం రేవంత్ ప్రసంగం

**భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించి భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు.**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాడింది. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లు గా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తమ ఆకాంక్షల సాధన కోసం ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యంగా విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అణగారిన కులాల ఆకాంక్షలు నెరవేర్చడం

2లో..

## బలవంతుడు అవసరమైనప్పుడు
# బలం చూపించాలి

### - పహల్గాం ఉగ్రవాద దాడిపై మోహన్ భగవత్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం లో 2025 ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి తరువాత దేశంలో పాకిస్థాన్ పట్ల కోపం పీక్స్‌కు చేరుకుంది. భారతదేశం పొరుగు దేశంపైన, ఉగ్రవాదంపై చర్యలు ప్రారంభించింది. ఈ విషయంపై ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ కూడా కీలక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి దాడుల చేసిన వారికి బుద్ధి చెప్పడం మన ధర్మం అని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ, "రావణ వధ క్షేమం కోసం జరిగింది. భగవంతుడు అతన్ని సంహరించాడు. ఇది హింస కాదు అహింస. అహింస మన ధర్మం కానీ హింసించేవవారికి వారికి ధర్మం నేర్పడం అహింసే. మనం ఎప్పుడూ మన పొరుగువారికి నష్టం కలిగించం. అయినప్పటికీ ఎవరైనా తప్పుడు మార్గాన్ని అవలంబిస్తే ప్రజలను రక్షించడం రాజు కర్తవ్యం. రాజు తన పని చేస్తాడు. ఈ యుద్ధం ధర్మం, అధర్మం మధ్య జరుగుతోందని గుర్తు చేస్తుంది. ప్రజలను వారి మతం అడిగి వారిని చంపారు. హిందూ మతం ఎప్పుడూ అలా చేయదు. ఇది మన స్వభావం కాదు. ద్వేషం, శత్రుత్వం మన సంస్కృతిలో లేదు కానీ నిశ్శబ్దంగా నష్టాన్ని భరించడం కూడా మన సంస్కృతిలో లేదు. మన గుండెల్లో బాధ ఉంది. మనం కోపంగా ఉన్నాం. చెడును నాశనం చేయడానికి మనం మన బలాన్ని చూపించాలన్నారు.రావణ

2లో..

## కేసీఆర్ సభ కోసం
# కాంగ్రెస్ నేతల ఎదురుచూపు

### - అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, కేసీఆర్ చేసే ప్రసంగం కోసం కాంగ్రెస్ నేతలు ఎక్కువగా ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. "కేసీఆర్ ఏం మాట్లాడతాడో తెలుసుకోవడానికి కాంగ్రెస్ నాయకులకు టెన్షన్ మొదలైంది. కానీ వారు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే" అంటూ హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రసంగం రాష్ట్ర రాజకీయాలకు

2లో..

## యుద్ధానికి సిద్ధమైన ఇండియన్ ఆర్మీ

### - పాకిస్తాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్, పాక్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. పాక్ గడ్డపై ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు మినీ స్విట్జర్లాండ్‌గా పిలిచే పహల్గామ్ బైసరన్ లోయలో చేసిన మారణహోమానికి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతీ భారతీయుడు భావిస్తున్నాడు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఉగ్రదాడికి పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవాలనే డిమాండ్లు భారీగా వినిపిస్తున్నాయి.

2లో..

## కష్టపడి పనిచేసేవారికి అండగా
# ఉండటం మా బాధ్యత

### - ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

- మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభించిన కూటమి ప్రభుత్వం
- శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం గ్రామంలో చంద్రబాబు పర్యటన
- మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న వైనం




**శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్)** కష్టపడి పనిచేసే స్వభావం ఉన్నవారికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని చంద్రబాబు అన్నారు. వేట నిషేధ సమయంలో ఆదాయం లేక మత్స్యకారులు పడే ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా చూశానని, వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొనే ఈ సాయాన్ని రెట్టింపు చేయాలని నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మత్స్యకారులకు వేట విరామ కాలంలో అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. గతంలో రూ.10 వేలుగా ఉన్న ఈ సహాయాన్ని రూ. 20 వేలకు పెంచారు. ఈ పథకం కింద నేడు 1,29,178 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి

2లో..



**భారత్-పాక్ వెయ్యేళ్లుగా కొట్టుకుంటూనే ఉన్నాయి**

2లో..

**భద్రతా దళాల కదలికలను ప్రత్యేక ప్రసారం చేయొద్దు**

2లో..



**మే నెల.. గడిచేదెలా.?**

2లో..

## అప్పటిలా కాదు..
# ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

### - వైసీపీ పీఏసీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు



అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసుకున్నారు. పీఏసీ సమావేశంలో జగన్

2లో..

## ఇది మోడ్రన్ పాలిటిక్స్ ట్రెండ్

### - యువత రాజకీయాల్లోకి రావాలి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)**(మోడ్రన్ రాజకీయాల్లో యువతరం వస్తేనే మజా ఉంటుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ –2025లో పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పాల్గొన్నారు. భారత్ సమ్మిట్ –2025 నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ అభినందించారు. దేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా కొత్త తరహా రాజకీయాలు నడుస్తున్నాయని రాహుల్ అభిప్రాయపడ్డారు. పదేళ్ల క్రితం ఉన్న పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదని అన్నారు. ప్రస్తుతం నడుస్తున్న మోడ్రన్ పాలిటిక్స్‌లోకి యువత వస్తేనే మరింత బాగుంటుందని

2లో..

## పాక్ వెన్నులో
# వణుకు పుట్టేలా చర్యలు

### - పహల్గామ్ ఘటన ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ అన్న బండి సంజయ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుండబోతున్నాయన్నారు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన 'రోజ్ గార్ మేళా'

2లో..

# ఉగ్ర స్థావరం ధ్వంసం

### - భారీగా ఆయుధాలు సీజ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతా దళాలు ముష్కరుల వేట కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగా కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతా దళాలు గుర్తించి ధ్వంసం చేశాయి. ఆ ఉగ్ర స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఉగ్ర స్థావరాలపై నిఘా వర్గాల సమాచారం మేరకు ఉత్తర కాశ్మీర్ జిల్లాలోని సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నారనే సమాచారం వచ్చిందన్నారు. ఆ సమయంలో సైన్యం ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఉగ్రవేటలో ఇది మరో ముందడుగు అని

2లో..

## ఎరుపెక్కుతున్న కర్రెగుట్టలు

- ఆపరేషన్ మావోయిస్ట్ ఏరివేత
- కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో కూంబింగ్
- దాదాపు 38 మంది మావోయిస్టులు మృతి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా భద్రతా బలగాలు రహస్యంగా ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కూంబింగ్ కార్యకలాపాలు కొనసాగుతుండగా ఆపరేషన్ వివరాలను ఛత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. భద్రతా బలగాలు చేపట్టిన

2లో..

### భద్రతా దళాల కదలికలను

# ప్రత్యేక్ష ప్రసారం చేయొద్దు

**- మీడియా, సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్, పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల పట్ల మీడియా, సోషల్ మీడియా కొంత సంయమనం పాటించాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సూచించింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రక్షణ సంబంధిత వార్తల కవరేజ్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు కేవలం మీడియాకే కాకుండా సోషల్ మీడియా నెటిజన్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం సరిహద్దుల్లో పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వేళ ప్రభుత్వం రక్షణ పరంగా చేపడుతున్న కీలకమైన చర్యలను కవర్ చేసే విషయంలో అత్యుత్సాహం చూపవద్దని తేల్చి చెప్పింది. మరీ ముఖ్యంగా రక్షణ చర్యలను ప్రత్యక్ష ప్రసారం చేయకూడదని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ తాజాగా ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేసింది. ఆ ప్రకటనలో "జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, వార్తా సంస్థలు, సోషల్ మీడియా యూజర్లు రక్షణ కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయకూడదు" అని స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల దేశానికి సంబంధించిన కీలక, వ్యూహాత్మక సమాచారం శత్రువులకు తెలిసే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇది అధికారులకు, ప్రభుత్వానికి సమస్యలు తీసుకువచ్చే అవకాశమే కాకుండా.. దేశ భద్రతకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని రక్షణ కార్యకలాపాలు, భద్రతా దళాల చర్యలకు సంబంధించిన వార్తలను ప్రేక్షకులకు, పాఠకులకు అందించే సమయంలో మీడియా సంస్థలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సూచించింది. అంతేకాకుండా ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు, రూల్స్ కచ్చితంగా పాటించాలని ఆదేశించింది. ప్రత్యేకంగా రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన రియల్-టైమ్ కవరేజ్, వీడియోల ప్రసారం, సైన్యం కదలికలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేయవద్దని తేల్చి చెప్పింది.

సున్నితమైన సమాచారాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేయడం వల్ల అది కాస్తా శత్రువులకు సహాయం చేసినట్టే అవుతుందని.. ఇలా చేయడం వల్ల దేశ ప్రణాళికల అమలులో ఇబ్బందులు కలిగించడమే కాకుండా సైన్యం భద్రతకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని పేర్కొంది. గతంలో కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడుల వంటి ఘటనల సమయంలో బాధ్యతారహితమైన న్యూస్ కవరేజ్ వల్ల ఎదురైన సమస్యలను ఈ సందర్భంగా కేంద్ర ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖ గుర్తు చేసింది. ఇష్టం వచ్చినట్లుగా న్యూస్ కవర్ చేయడం వల్ల జాతీయ ప్రయోజనాలపై ఊహించని ప్రతికూల పరిణామాలను కలిగిస్తుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కార్గిల్ యుద్ధం, 26/11 ముంబై దాడులు, కాందహార్ విమానం హైజాక్ వంటి ఘటనల సమయంలో జరిగిన ఘటనలు గుర్తుంచుకోవాలని హితవు పలికింది. రాబోయే రోజుల్లో మీడియా, సోషల్ మీడియా ఈ సూచనలను తప్పక పాటించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది

# మే నెల.. గడిచేదెలా.?

**- ఎండకి ఉడికి పోతున్న జనం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయి. ఏప్రిల్ నెలలోనే సూర్యుడు జనాలకు చుక్కలు చూపుతున్నాడు. ఇక మే నెల, జూన్ గడిచేదెలా? అన్న భయం అందరినీ పట్టుకుంది. ఎండలతో పాటు వడగాలుల తీవ్రత కూడా అధికంగా ఉండటంతో పాటు ఉక్కపోతకు జనం అల్లాడిపోతున్నారు. ఇప్పటికే అనేక మంది వడదెబ్బ తగిలి ఆసుపత్రులకు చేరుతున్నారు. ప్రభుత్వ ప్రయివేటు ఆసుపత్రులన్నీ జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు వంటి వాటితో ఇబ్బందులు పడుతూ ఆసుపత్రుల్లో ఇన్ పేషెంట్లుగా చేరుతున్నారు. ఇప్పటికే ఏపీలో నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో టచ్ కావడంతో రాను రాను ఎండలు మరింత పెరుగుతాయన్న హెచ్చరికలతో భయపడిపోతున్నారు. తెలంగాణలో నిప్పుల కొలిమిని తలపిస్తుంది. హైదరాబాద్ నగరం ఉదయం పది గంటల నుంచి నిర్మానుష్యంగా మారుతుంది. ఉదయం పది గంటల నుంచి మొదలయిన భానుడి ప్రతాపం సాయంత్రం ఐదు గంటల వరకూ కొనసాగుతుంది. ఇప్పటికే నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటిపోవడంతో హైదరాబాద్ వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక్కడ 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ రెండు ఎండల తీవ్రత మరింత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణ ఉష్ణోగ్రతల కంటే గరిష్టంగా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని కూడా తెలిపింది. ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం జిల్లా బూర్జ, హిరమండలం, లక్ష్మీనరసుపేట, పాతపట్నం, విజయనగరం జిల్లా సంతకవిటి, పార్వతీపురంమన్యం జిల్లా గరుగుబిల్లి, పాలకొండ మండలాల్లో తీవ్రవడగాలులు, 28 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఆదివారం 4 మండలాల్లో తీవ్ర, 17మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఒకటి, విజయనగరం జిల్లాలో15, పార్వతీపురంమన్యం జిల్లాలో 9, అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు , తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అలెర్ట్ గా ఉండాలని సూచించారు.

### అప్పటిలా కాదు.. ఇప్పుడు

# ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

# ఇది మోడ్రన్ పాలిటిక్స్ ట్రెండ్

అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విపక్షాలు అణిచివేతకు గురి అవుతున్నాయని సభల్లో మాట్లానీయకుండా చేస్తున్నారని అన్నారు. అందుకే వేరే వేదికలను ప్రతిపక్షాలు వెతుక్కోవాల్సి ఉంటుందని తెలిపారు. చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటి పరిష్కార మార్గాలను కూడా వారి చూపిస్తున్నారని రాహుల్ చెప్పారు. ఇప్పుడు నాయకులు కూడా ప్రజలు చూపిన బాటలోనే వెళ్లాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. తాను భారత్ జోడో యాత్ర ప్రారంభించినప్పుడు పెద్దగా ప్రాధాన్యత రాలేదని నడుస్తున్న పది రోజుల్లోనే భారీగా జనం స్పందించడం కనిపించిందని అన్నారు. ప్రజల గురించి మరింత తెలుసుకుందామని ఆ యాత్ర చేసినట్టు రాహుల్ తెలిపారు.

భారత్ జోడో యాత్ర ద్వారా తాను చాలా నేర్చుకున్నట్టు రాహుల్ వివరించారు. సగం దూరం నడిచే సరికే తనలో చాలా మార్పు వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు వినడం వారితో మాట్లాడటం అన్నింటిలో ఈ ఛేంజ్ కనిపించిందన్నారు. ప్రేమతో ఉన్నప్పుడే ప్రజలు ప్రేమను పంచుతారని అన్నారు. ఆ యాత్ర తర్వాత విద్వేషాల బజారులో ప్రేమదుకాణం తెరిచానంటు కామెంట్ చేశారు. ప్రభుత్వాలు చేసే పాలసీలపై విస్తృతంగా చర్చ జరగాలని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అసలు సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే ఛాన్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేరుగా ప్రజలకు చేరువ అయ్యేందుకు రకరకాల వేదికలను ఎంచుకోవాల్సి వస్తుందని వివరించారు. అంతకు ముందు ఇదే సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను వివరించారు. రైతులకు రుణమాఫీ కోసం 20 వేల కోట్లు ఇచ్చామని తెలిపారు. వారికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని పేర్కొన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు 12వేలు అందిస్తున్నట్టు వివరించారు. రైతులకు ప్రాధాన్యత ఇస్తూనే యువతరానికి మంచి అవకాశాలు కల్పిస్తున్నట్టు రేవంత్ వివరించారు. వచ్చిన ఏడాదిన్నరలోపే యాభై వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్టు తెలిపారు. వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ తెచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు విదేశాల్లో పర్యటిస్తున్నట్టు చెప్పారు. మహిళలను కూడా ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు.

### 'తెలంగాణ రైజింగ్'

# బ్రాండ్ అంబాసిడర్లు మీరే

మా కర్తవ్యం అని సీఎం రేవంత్ అన్నారు. భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను మేం ప్రారంభించాం. 15 ఆగస్టు 2024 న రూ.20,617 కోట్లు చెల్లించి 25లక్షల 50 వేల మంది రైతులను పూర్తిగా రుణ విముక్తులను చేశాం. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలంగాణ రైతాంగానికి అప్పుల నుంచి విముక్తి లభించింది. భారతదేశంలోనే ఇది అతిపెద్ద రుణ మాఫీ. తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.12,000 సాయం అందిస్తున్నాం. వ్యవసాయ రంగంలో భూమి లేని, భూమి కలిగిన రైతులకు కలిపి ఏటా రూ.20,000 కోట్లకు పైగా నిధులు ఇస్తున్నాం. రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. రైతు బీమా, పంటల బీమాలతో రైతులకు లబ్ధి చేకూరుస్తున్నాం అని అన్నారు.ంయువతలో నైపుణ్యం పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించాం.మేం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగలిగాం. 5 లక్షల మంది యువతకు ప్రయోజనం కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించుకున్నాం. ప్రజా పయోగ విధానాలను రూపొందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నీటిపారుదల, విద్యపై దృష్టి సారించారు. శ్రీమతి ఇందిరాగాంధీ గారు రోటీ, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారు. ఆ తర్వాత వచ్చినముగ్గురు కాంగ్రెస్ ప్రధానులు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్, వారు ఆధునికీకరణ, అభివృద్ధి, టెలికాం, సాఫ్ట్ వేర్ వంటి ప్రపంచ సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారు. వారి కృషి వల్లే భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది అని సీఎం రేవంత్ అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు మా ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యం. దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్లో జరిగిన పెట్టుబడుల సదస్సులకు మేం హాజరయ్యాం. ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు రూ.2.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మా ప్రభుత్వానికి మహిళలు, రైతులు, యువతే ప్రధాన భాగస్వాములు. మా రాష్ట్రంలో అద్భుతమైన మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారు. కొంత మంది మహిళలు కలిసి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది స్వయం సహాయక సభ్యులున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే మా లక్ష్యం. సోలార్ పవర్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులకు మహిళలను యజమానులను చేశాం.మన విద్యుత్ పంపిణీ సంస్థలు వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు మహిళా సౌర విద్యుత్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కార్పొరేట్ రవాణా సంస్థలతో పోటీ పడుతూ మహిళలు 600 బస్సులను నడుపుతున్నారు. సోలార్ ప్లాంట్లు, ఈవీ బస్సులు నడపడంలో అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలతో మన మహిళా పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి మహిళను ఇంటి యజమానిని చేయాలని సంకల్పించాం. తొలి ఏడాదిలో 4,50,000 కుటుంబాలకు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.22 వేల కోట్లు అందిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం.మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం 15 నెలల్లో రూ.5 వేల కోట్లు ఖర్చు చేశాం.200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం. మా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ .10 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నాం. సీఎంఆర్ఎఫ్ ద్వారా పౌరుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఏడాదిలో ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,000 కోట్లు ఆర్థికసాయం అందించాం. మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ను కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నాం. న్యూయార్క్ లోని హడ్సన్ నది, లండన్ లోని థేమ్స్ నది, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదీ, నదీతీర అభివృద్ధిని అధ్యయనం చేశాం. భవిష్యత్తులో మూసీ మన నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మారి వేలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది" అని సీఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అనేక ఇన్ ఫ్రా ప్రాజెక్టులు చేపడుతున్నాం.30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి నగరం ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం. 370 కిలోమీటర్ల పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో రైలు విస్తరణ చేపడుతున్నాం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం పేదలకు పంచడమే మా విధానం. సంస్కరణల విషయంలో మేం పారదర్శకంగా, క్రియాశీలకంగా ఉన్నాం. త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నాం . ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం" అని అన్నారు. "భారతదేశంలో కుల సర్వే నిర్వహించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వంగా ఉంది. దేశంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ. ట్రాఫిక్ పోలీస్ విభాగంలో థర్డ్ జెండర్ ను రిక్రూట్ చేసుకున్న తొలి ప్రభుత్వం తెలంగాణ అని చెప్పడానికి సంతోషిస్తున్నా. మేం ఇప్పుడే పని మొదలు పెట్టాం ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ప్రజల జీవితాలను మార్చేందుకు మేం చేపట్టిన మిషన్ లో చేరాలని మీ అందరినీ ఆహ్వానిస్తున్నా. మీ అనుభవం, పరిజ్ఞానం, నైపుణ్యాలను మాతో పంచుకోండి. మీరే 'తెలంగాణ రైజింగ్' బ్రాండ్ అంబాసిడర్లుగా మారి తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటండి" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## బలవంతుడు అవసరమైనప్పుడు బలం చూపించాలి

వధ కూడా జరిగింది ఎందుకంటే అతను తన మనసు మార్చుకోవడానికి నిరాకరించాడు. వేరే మార్గం లేదు. రాముడు అతనిని సంహరించాడు కానీ అతనికి బాగుపడే అవకాశం కూడా ఇచ్చాడు, అతను మారకపోవడంతో అతని వధ జరిగింది. బలమైన ప్రతిస్పందన అవసరం. నిజమైన అహింసావాది బలవంతుడు కూడా కావాలి. బలం లేకపోతే వేరే మార్గం లేదు కానీ బలం ఉన్నప్పుడు అవసరమైనప్పుడు ఆ బలాన్ని చూపించాలన్నారు మోహన్ భగవత్.

## కేసీఆర్ సభ కోసం కాంగ్రెస్ నేతల ఎదురుచూపు

దిశానిర్దేశం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ బావుటా ఎగరేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం కష్టపడి పని చేశామని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్, కేసీఆర్ వైపే చూస్తున్నారని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలకు నిలయంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని ఆత్మహత్య తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఏడాదిన్నర కాలంలో పాలు, నీళ్ల తేడా ప్రజలకు తెలిసిందన్నారు. కాంగ్రెస్ నాయకులు టెన్షన్ పడకండి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. 6 గ్యారంటీలంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఫైర్ అయ్యారు హరీష్ రావు. అయితే గెలిచిన తర్వాత మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. అందుకే ఇప్పుడు తెలంగాణ ప్రజలు మళ్ళీ గులాబీ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. తాము నిర్వహించబోయే బహిరంగ సభ కోసం కూడా తెలంగాణ ప్రజలు మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని వెల్లడించారు. భారీ ఎత్తున ఈ సభకు తెలంగాణ ప్రజలు వస్తారని కూడా ఆయన స్పష్టం చేశారు.

### యుద్ధానికి సిద్ధమైన

# ఇండియన్ ఆర్మీ

ఈ క్రమంలోనే ఇప్పటికే పాక్‌పై భారత్ అనేక ఆంక్షలు విధించగా అందుకు ప్రతిగా పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు భారత ఆర్మీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది.భారత్ పాక్ మధ్య ప్రస్తుతం యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ ఇండియన్ ఆర్మీ ఎక్స్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. "సిద్ధంగా, అలర్ట్‌గా ఉన్నాం" అంటూ ఆ వీడియోను ఎక్స్‌లో పంచుకుంది. "మిషన్ రెడీ ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా. దేనికీ భయపడం. ఏదీ మమ్మల్ని ఆపదు. ఎల్లప్పుడూ సిద్ధంగానే" అంటూ సైనికుల విన్యాసాలకు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇక ఈ వీడియోను చూస్తున్న నెటిజన్లు, పాక్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను భారత్ సీరియస్‌గా తీసుకుంది. ఇప్పటికే ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఏరివేసే ప్రక్రియ ప్రారంభం అయింది. ఇప్పటికే కొందరిని ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టగా మరింత మందిని వేటాడే పనిలో పడ్డారు. అదే సమయంలో ఇలాంటి ఉగ్రమూకలకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్‌పైనా ప్రతీకార చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఈ పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత కూడా సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వద్ద పాక్ కవ్వింపులకు పాల్పడుతోంది.

ఈ క్రమంలోనే కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ సైనికులపై కాల్పులు జరుపుతోంది. అయితే ఈ దాడులను ఇండియన్ ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు సైనిక ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్%-%పాక్ మధ్య యుద్ధం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే యుద్ధం విషయంలో మాత్రం భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే దాయాది దేశంపై భారత్ ఏ విధంగా ప్రతీకారం తీర్చుకోబోతోంది అనేదానిపై సర్వతార్ ఉత్కంఠ నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇండియన్ ఆర్మీ పెట్టిన పోస్ట్ మరింత ఆసక్తిని పెంచుతోంది.

## కష్టపడి పనిచేసేవారికి అండగా ఉండటం మా బాధ్యత

రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 258.35 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. మత్స్యకారులతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా వారికి అన్ని విధాలా మేలు చేసే కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.కష్టజీవులతో గడిపిన సమయం, రాష్ట్ర ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేయాలనే తన సంకల్పాన్ని మరింత దృఢపరిచిందని చంద్రబాబు చెప్పుకొచ్చారు. టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్లు నరికేయడం పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు.గత పాలకుల్లా బటన్ నొక్కి ప్రచారం చేసుకోవడం తనకూ వచ్చని కానీ చేయాల్సింది అది కాదన్నారు. ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నాము. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నాము. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం తర్వాత విశాఖలో ఆంధ్రా యూనివర్శిటీ సెంటినరీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరి కన్నా డాక్టర్లు ఎక్కువ కష్టపడతారని టెక్నాలజీ , మెడికల్ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు రావాల్సి ఉందన్నారు. విశాఖకు గూగుల్ వస్తోందని చంద్రబాబు తెలిపారు. గూగుల్ రాకతో విశాఖ డేటా సెంటర్ రాత మారుతుందని స్పష్టంచేశారు.

# ఎరుపెక్కుతున్న కర్రెగుట్టలు

ఆపరేషన్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలిసింది. ఇప్పటి వరకు లభించిన సమాచారం ప్రకారం దాదాపు 38 మంది మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలు అధునాతన ఆయుధాలు, సాటిలైట్‌లు, డ్రోన్ల సహాయంతో ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. హెలీకాప్టర్లతో గగనతలంలో నుంచి మావోయిస్టుల మీద బాంబుల వర్షం కురిపిస్తున్నారు.కర్రెగుట్ట ప్రాంతాన్ని మూడువైపులా చుట్టుముట్టిన భద్రతా దళాలు మావోయిస్టులకు తప్పించుకునే మార్గం లేకుండా చేశాయి. ఈ ఆపరేషన్‌లో దాదాపు 10 వేల మంది భద్రతా సిబ్బంది మోహరించగా అడవి ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల నుంచి బలమైన ప్రతిఘటన ఎదురైనప్పటికీ భద్రత దళాలు సమర్థవంతంగా ముందుకు సాగుతున్నాయి. కాల్పులు, బాంబుల ధ్వని కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భద్రతా బలగాల భారీ దాడితో మావోయిస్టు శిబిరాలు ధ్వంసమైనట్లు తెలిసింది. కాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టుల వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.కాగా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా సరిహద్దుల్లో కర్రెగుట్టల అటవీ ప్రాంతం ఉంటుంది. గత కొన్ని వారాలుగా కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అంతేకాకుండా, వారు కొత్తగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నట్లు, విధ్వంసక చర్యలకు పాల్పడేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు కూడా సమాచారం ఉంది. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్‌ను నిర్వహిస్తున్నాయి. తెలంగాణ పోలీసుల ప్రత్యేక బలగాలు (గ్రేహౌండ్స్), కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), ఛత్తీస్‌గఢ్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో ఈ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భద్రతా బలగాలు కర్రెగుట్టల అటవీ ప్రాంతంలోకి పలు బృందాలుగా చొచ్చుకెళ్లాయి. అడుగడుగునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో దాదాపు 38 మంది మరణించగా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# ఉగ్ర స్థావరం ధ్వంసం

చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులకు మనుగడ లేకుండా చేసేందుకు సిద్ధమైంది. ఉగ్రదాడి తర్వాత నుంచి భద్రతా దళాలు జమ్మూకాశ్మీర్‌లోని అణువణువూ జల్లెడపడుతున్నారు. ఇప్పటికే పలువురు ఉగ్రవాదుల నివాసాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే.మరోవైపు, కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దరిని భద్రతా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నాయి. ఇక, భారత్, పాక్ సరిహద్దులోనూ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగుతోంది. సరిహద్దులో పాక్ సైన్యం భారత సైనికులపై కాల్పులకు దిగింది. దీంతో భారత్ సైన్యం కూడా ఎదురుకాల్పులు జరుపుతూ వారికి ధీటుగా ఎదుర్కొంటోంది. సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ తన సైన్యాన్ని పెంచుతున్నట్లు సమాచారం. దీంతో భారత్ కూడా సరహద్దులోకి పెద్ద ఎత్తున బలగాలను మోహరించింది. ఈ క్రమంలో ఎప్పుడేం జరుగుతుందో అని సరిహద్దు ప్రజలు ఆందోళనలో ఉన్నారు.

## పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు

కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పాటు జీఎస్టీ చీఫ్ కమిషనర్లు సందీప్ ప్రకాశ్, వి.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న నాయకుడు మోడీ అన్నారు. 2022 అక్టోబర్ 22న ప్రారంభమైన 'రోజ్ గార్ మేళా' నేటికీ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 రోజ్ గార్ మేళాలను నిర్వహించి 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసినమన్నారు.

### భారత్-పాక్ వెయ్యేళ్లుగా

# కొట్టుకుంటూనే ఉన్నాయి

**కశ్మీర్ అంశంపై ట్రంప్ స్పందన**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)భారత్, పాకిస్థాన్ దేశాలు కశ్మీర్ విషయంలో 1,000 ఏళ్లుగా కొట్టుకుంటూనే ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో ఏకంగా 1,500 ఏళ్లుగా ఉద్రిక్తతలు నెలకొని ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి పహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆయన మాటలపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర విస్మయం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియల కార్యక్రమానికి వాటికన్‌కు బయలుదేరే ముందు ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్-పాక్ సంబంధాలపై స్పందిస్తూ, తనకు భారత్‌తోనూ, పాకిస్థాన్‌తోనూ సన్నిహిత సంబంధాలున్నాయని అన్నారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న కశ్మీర్ వివాదానికి ఇరు దేశాలు కచ్చితంగా ఏదో ఒక పరిష్కారం కనుగొంటాయని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన దాడి (ఉగ్రదాడి) చాలా దురదృష్టకరం.ట్రంప్ వ్యాఖ్యలు వెలుగులోకి వచ్చిన వెంటనే, పలువురు సోషల్ మీడియా వినియోగదారులు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయనపై విమర్శలు గుప్పించారు. "ఆయన చాలా ఇబ్బందికరంగా మాట్లాడుతున్నారు" అని ఒక వినియోగదారు వ్యాఖ్యానించగా, "కశ్మీర్ వివాదం గురించి ఆయనకంటే బాగా ఎవరికీ తెలియదు" అంటూ మరొకరు వ్యంగ్యంగా స్పందించారు. "వివిధ కాలాల్లో భూభాగాల పేర్లు మారినా, అదే ప్రాంతంపై గిరిజన యుద్ధాలు 8వ శతాబ్దం నుంచే ఉన్నాయి. మంచి ప్రయత్నం" అని మరో వినియోగదారు పేర్కొన్నారు. గతంలో తన అధ్యక్ష పదవి కాలంలో, ఇరు దేశాల నేతలు ఆసక్తి చూపితే కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం చేయడానికి తాను సిద్ధమని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తనను కోరినట్లు కూడా ట్రంప్ అప్పట్లో పేర్కొనగా, భారత్ ఆ వాదనను తీవ్రంగా ఖండించింది.

# పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- మే 4వ తేదీన యుజిసి నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని**
**- కేంద్ర విద్యాశాఖ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారులు సూచించారు.**

**సిద్దిపేట** శనివారం జిల్లా కలెక్టర్లతో న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మే 4వ తేదీన నిర్వహించనున్న యుజిసి నీట్ పరీక్ష పగడ్బందీ నిర్వహణపై తగు సలహాలు, సూచనలు జారీ చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేసి, అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తుతో పరీక్ష నిర్వహించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను అన్ని విధాలుగా సిద్ధం చేసి ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

- ఎమ్మెల్యే గల్లా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్) భారతదేశంలో అమాయకపు ప్రజల పై పాకిస్తాన్ ముష్కరులు సాగించిన దమనకాండకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు. శనివారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదులు దాడులకు వ్యతిరేకంగా, చనిపోయిన వారి శాంతి కలగాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవి ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ దేగల ప్రభాకర్, మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్ర మరియు పార్టీ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన అమరవీరులకు నివాళు లర్పిస్తున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించాము.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలసి పోరాడుదాం, దేశం నుంచి ఉగ్రవాద భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిస్తున్నాను.విద్వేషాలు రెచ్చకొట్టి ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిపై భారత దేశం కఠిన చర్యలు తీసుకుంటుంది.ఉగ్రవాద దాడులలో మృతి చెందిన వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుంది.ఉగ్రవాద దాడులకు పాల్పడిన ప్రేరేపించే దేశాలకు భారత దేశం నుంచి తీవ్ర ప్రతిఘటన అని ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు. మత విద్వేషాలు రెచ్చకొట్టి లబ్దిపొందాలని చూసే ఉగ్రవాదసంస్థలకు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని దేగల ప్రభాకర్, మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్రలు హెచ్చరించారు

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ మాత్రమే కాదు
## అది తెలంగాణ ప్రజల అరవై ఏళ్ల 'రణ నినాద' సభ

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డీ



కాప్రా(ప్రశ్న న్యూస్) దోపిడీ, అణిచివేత, కరువు, ఆత్మహత్యలు, ఎన్కౌంటర్లు, నిర్బంధం ఈ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్న సమయంలో, ఇక్కడి ప్రజల గొంతుకై నినదించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీ.తెలుగుదేశం, బిజెపి, కాంగ్రెస్ ల మాయమాటలకు, నయవంచనకు లోనై ప్రజలు ఆత్మహత్యల దారి పట్టినప్పుడు, మాకు దిక్కెవరిని కంటికి కుండెడుగా ఏడుస్తున్న సందర్భంలో ఈ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని సగర్వంగా నిలబెట్టడానికి కేసీఆర్ ఆధ్వర్యంలో ఇరవై ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ పార్టీ పదిహేనేళ్ల ఉద్యమ ప్రస్థానంలో, పదేండ్ల అధికారంలో తెలంగాణ ప్రజలకోసం, హక్కులకోసం పోరాడింది. నేడు ప్రతిపక్షంలో కూడా తెలంగాణ ప్రజల కోసం పోరాడుతూనే ఉంది.అరవై ఏళ్ల విధ్వంసాన్ని చక్కదిద్ది పదేళ్ల సువర్ణ పాలన చేసే అవకాశం బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన తెలంగాణ ప్రజలు ఈసారి కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మరోసారి తమ జీవితాలను, తమ పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకున్నారు. ప్రజలు అధికారం ఇవ్వలేదని టిఆర్ఎస్ పార్టీ ఎక్కడా నిశ్శబ్దంగా ఉండలేదు. ఎక్కడికక్కడ కాంగ్రెస్ అరాచక పాలన మీద నిలదీస్తూనే ఉంది.ప్రజా పోరాటాలకు చుక్కానిలా నిలిచింది. కేవలం 15 నెలల్లోనే ప్రజల్లోపల కాంగ్రెస్ పార్టీ తెచ్చుకున్నంత వ్యతిరేకత ఈ దేశంలో మరే సందర్భంలో ఏ పార్టీ కూడా తెచ్చుకోలేదు. తెలంగాణ భవిష్యత్ నిర్దేశన రేపటి రజతోత్సవ సభతో తెలంగాణ ప్రజలకు తెలుస్తుంది.

## సంక్షేమ పథకాలు గంగపుత్రులు
## సద్వినియోగించుకోవాలి

- తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి
టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో సాంప్రదాయ మత్యకార గంగపుత్రుల కొరకు రాష్ట ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఇటీవలే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఫిషర్మెన్ రాష్ట అధికార ప్రతినిధిగా నియమితులైన కల్లేడ నరేష్ కుమార్ గంగపుత్రకు అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాష్ట ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్టములోని సాంప్రదాయ మత్యకార గంగపుత్రులు సద్వినియోగం చేసుకునే విధముగా వారికి అవగాహన కల్పిస్తూ చేపల చెరువులలో నూతనంగా ఏర్పాటు చేసే మత్య సహకార సంఘాలు మత్య సహకార మార్కెటింగ్ సంఘాలు మహిళా మత్య సహకార సంఘాలలో సాంప్రదాయ మత్యకార గంగపుత్ర బెస్త కులస్తులకు తొలుత అవకాశం కల్పించే విధముగా కృషి చేస్తూ రాజకీయ ఆర్థిక సామాజికంగా వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.

# చట్ట విరుద్ధ కార్యకలాపాలను
# నిరోధించడమే లక్ష్యం: ఎస్పీ దామోదర్

**లాడ్జిలు, హోటల్, వాహనాలు పలు ప్రదేశాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్న పోలీసులు**

**లాడ్జి, హోటల్స్ అనుమానాస్పదంగా అన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి**





ఒంగోలు ( ప్రశ్న న్యూస్ ) శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ,చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జి,డార్మిటరీస్, హొటల్,వాహనాలను పలు ప్రదేశలను తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో బస చేసిన వ్యక్తల వివారాలను పరిశీలించి, కోత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి వారి యొక్క వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పలు ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేసారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్ తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టంప్రకారం చర్యలు తీసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేకఅసాంఘిక కార్యకలాపాలు, అక్రమ మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా
## వాచ్డాగ్ కమిటీలు పనిచేయాలి

**సిద్దిపేట** వాతావరణ మార్పులు, తరిగిపోతున్న నీటి వనరుల నేపథ్యంలో జిల్లాలో నీటి కొరత ఏర్పడకుండా జిల్లా స్థాయిలో వాచ్డాగ్ కమిటీలు పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. శనివారం ఐడి ఓసి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ జిల్లా స్థాయి వాచ్డాగ్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నీటి వనరులు తరిగిపోతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా కమిటీ పనిచేయాలని సూచించారు. జిల్లాలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పై సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడానికి ముందుగానే 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ ప్లాట్ ఏరియా ఉన్న అన్ని భవనాలు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఆర్డబ్ల్యూహెచ్ఎస్, కలిగి ఉండాలని. అదేవిధంగా 10 వేల చదరపు మీటర్లు మరియు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న భారీ భవనాలలో అలాగే 100 మరియు అంతకంటే ఎక్కువ యూనిట్లు ఉన్న గ్రూప్ హౌస్లకు వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్లను కలిగి ఉండేలా చూడాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్ లు, ప్రభుత్వ హాస్టల్ లో మరియు అన్ని ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో వాచ్డాగ్ కమిటీలు ఎల్లప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎక్కువ నీరు వృద్ధా జరిగే ప్రదేశాలు, భవనాలను గుర్తించి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పట్టణ స్థానిక సంస్థలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ సర్వే నిర్వహించి నివేదికను అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట వాల్టా చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రజలకు నల్లాల ద్వారా మంచినీటి అందించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, నీటి సమస్య అధికంగా ఉండబోతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు చైతన్య పరచాలన్నారు. ఏప్రిల్ నెలతో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ముగిసిపోతున్న నేపథ్యంలో అధికారులు వచ్చిన దరఖాస్తులపై చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఎల్-1 అనుమతులు త్వరగా పూర్తి చేసి పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎల్ 2, ఎల్ 3 లపై చర్యలు తీసుకోవడంతో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. పెండింగ్ అధికంగా ఉన్నచోట అదనపు సిబ్బందిని నియమించుకొని త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ కమిషనర్ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మూగ జీవాలకు నీటి సదుపాయం

**ఒంగోలు** ఒంగోలు నగరంలో మూగ జీవాలకు, పక్షులకు త్రాగు నీటి సదుపాయం కల్పించడంలో భాగంగా ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ నీటి తొట్టెలను ఏర్పాటు చేసింది.వీటిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు.వేసవిలో పక్షులు త్రాగునీటి ఎద్దడి పడకుండా ఉండేలా ప్రతీ ఒక్కరూ భాద్యతతో ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మునిసిపల్ కమీషనర్ శ్రీ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## క్యారమ్స్ ఆడిన మంత్రి మండిపల్లి

**అనంతపురం** అనంతపురం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యారంస్ ఆడారు.మడకశిరలో పర్యటించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇండోర్ స్టేడియాన్ని ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించా రు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు స్థానిక టిడిపి నాయకులతో కలిసి సరదాగా ఇండోర్ గేమ్స్ ఆడారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో హెడ్ నర్స్
## అనుమానాస్పద స్థితిలో మృతి...

- ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్య చేసుకుందంటున్న స్నేహితులు...
- హత్యేనని పోలీసులకు ఫిర్యాదు చేసిన పేరెంట్స్

**కరీంగనర్** కరీంనగర్ లోని జ్యోతినగర్ లో నివాసం ఉండే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో హెడ్ నర్సుగా పనిచేసే ఝాన్సీ అనుమానాస్పద స్థితిలో మృతి కలకలం సృష్టిస్తోంది.

పెద్దపల్లి జిల్లా పాలితం గ్రామానికి చెందిన ఝాన్సీ కరీంనగర్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో హెడ్ నర్స్ గా పని చేస్తున్నారు. జ్యోతినగర్ లో స్నేహితులతో కలిసి రూమ్ లో ఉంటుండగా రాత్రి ఇంజెక్షన్ తీసుకుని సూసైడ్ చేసుకుందని రూమ్ మెంట్స్ తెలిపారు. ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయిందని చెప్పారు. ఝాన్సీ పేరెంట్స్ మాత్రం ఆత్మహత్య కాదు హత్యేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొన్న రాత్రి ఓ అబ్బాయితో ఫోన్లో మాట్లాడిందని రూమ్ మెంట్స్ తెలిపారు. ప్రేమ వ్యవహారంతోనే ఆత్మహత్య చేసుకుని ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. టూ టౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## మే 11 నుండి 13వ తేదీ వరకు
## శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

- మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక వసంతోస్వాలను పురస్కరించుకుని మే 6వ తేదీ ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు.

## హైదరాబాద్‌లో నలుగురు
## పాకిస్థానీలకు నోటీసులు

**హైదరాబాద్** హైదరాబాద్ లో 4 గురు పాకిస్థానీలకు పోలీసులు నోటీసులు జారీ చేసారు. ఈ నలుగురు షార్ట్ టర్మ్ వీసా (ుఎ) హోల్డర్స్ గా ఉన్నట్టు గుర్తించారు. ఆదివారం లోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని నోటీస్ లో పోలీసులు పేర్కొన్నారు. హైదరాబాద్ , సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ లో కలిపి 213 మంది పాకిస్తానీ లు వున్నారు. వీరిలో నలు గురు షార్ట్ టర్మ్ వీసా మినహాయిస్తే మిగతా అందరికీ లాంగ్ టర్మ్ వీసాలు (ుఎ) ఉన్నట్టు గుర్తించారు. లాంగ్ టర్మ్ వీసా లు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చింది. దీంతో షార్ట్ టర్మ్ వీసా కలిగిన నాలుగు పాకిస్తానీ లకు హైదరాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు.

## బీఆర్ఎస్ సభకు ఏర్పాట్లు పూర్తి

**వరంగల్** వరంగల్, ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సభకు విచ్చేస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా రూట్ మ్యాప్ రూపొందించారు. ఎటువైపు నుండి వస్తే అటుగా 5 జోన్లు, 5 మార్గాలు, 5 పార్కింగు స్థలాలు కేటాయించారు. మూడు జాతీయ రహదారులకు అందుబాటులో సభాస్థలి పార్కింగ్ ఏర్పాట్లు చేసారు.

## మాజీ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ పై
## రైతులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- చేపల చెరువులు సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్నారంటూ ఆవేదన
- 30 మంది రైతులను ఇబ్బంది పెడుతున్నారంటూ మొర
- తమ సమస్యను త్వరగా పరిష్కరించాలని విన్నపం
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామానికి చెందిన ఉప్పలపాటి వెంకటకృష్ణారావు, పలువురు రైతులు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ గండి బాబ్జీలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మాజీ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ వల్ల దాదాపు 30 మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని.. నాగేంద్ర అనే బినామీని పెట్టుకొని రైతులు చేపల చెరువు సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని.. అధికారులు వారికి తొత్తులుగా పనిచేస్తూ తమను పట్టించుకోవడంలేదని.. దయ చేసి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

నాటి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అండతో తీగల చెరువు డొంకను వైసీపీ నాయకుడు నాసిన మల్లికార్జున దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని.. అయినా అధికారులు పట్టించుకోలేదని. ఈ ఆక్రమణపై వెంటనే చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా విడవలూరుకు చెందిన దాసరి విజయ్ కుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం ముసాపురం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గతంలో తమకు ప్రభుత్వం బీఫారం ఇచ్చిన భూమిని కబ్జాదారులు దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని ఫిర్యాదు చేశాడు. కడప జిల్లా వీరపునాయునిపల్లె ఉరుటూరు గ్రామానికి చెందిన కొత్తపు పెద్దగంగిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాను టీడీపీకి అనుకూలంగా మాట్లాడటంతో అంధుడైన తనకు వస్తున్న పింఛన్ ను వైసీపీ నేతలు జగన్ రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ఆపించాడని.. తనకు ఆగిన పింఛన్ ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగులకు చెందిన మత్స్యరాస సన్యాసిరాజు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని సర్వేసి తమకు అప్పగించాలని అధికారులకు చలానా కట్టి అర్జీ పెట్టుకుంటే.. అధికారులు వచ్చి ఎటువంటి సర్వేచేయకుండా ఫోటోలు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించకుండానే క్లోజ్ చేశారని ఫిర్యాదు చేశాడు.కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సుంకర వీరభద్ర ప్రసాద్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షానికి చెరువుకు గండ్ల పడ్డాయని.. ఈ గండ్లు పూడ్చేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని గండ్లను పూడ్చేలా చూడాలని విన్నవించారు.నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన జక్కం రెడ్డి భాస్కర్ రెడ్డి గ్రీవన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు పిత్రార్జితంగా వచ్చిన భూమిని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ంఓఅ చైర్మెన్ రాధాకృష్ణారెడ్డి ఆక్రమించుకున్నాడని.. ఈ అక్రమణకు అధికారులు కూడా సహకరించారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

## ఐటిఐ విద్యార్థులను కూలీలుగా
## మారుస్తున్న సింగరేణి...

- గాడి తప్పుతున్న అప్రెంటిషిప్ వ్యవస్థ...

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు సింగరేణి విస్తరణ వలన భూములు కోల్పోయిన నిర్వాసితులు కుటుంబాల ఐటిఐ విద్యార్థులు మరియు పాలకుల అవలంబిస్తున్న విధానాల వలన కుటుంబ ఆర్థిక వ్యవస్థ చింద్రమై పోతున్న ఆర్థిక బాధలు ఒకవైపు రోగాలు రోప్పులు కుటుంబ వ్యవస్థ బతకడమే భారమవుతున్న ఈ రోజుల్లో ఉన్నత చదువులు చదవలేక ఆశల్ని చంపుకొని తక్కువ కాలంలో కుటుంబానికి తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా ఉండి బతకడం కోసం ఐటిఐ ప్రత్యామ్నాయ మార్గంగా యువత ముందుకు సాగుతున్న తరుణంలో సింగరేణిలో అప్రెంటసిప్ వ్యవస్థ గాడి తప్పుతున్నది. అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో అప్రెంటిస్షిప్ వ్యవస్థ పేరుతో కూలీలుగా మారుస్తున్నారు అయితే ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ట్రైనింగ్ నేర్పించేందుకు ఒక టెక్నీషియన్నే అటాచ్ చేస్తారు వారి ద్వారా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రభుత్వ ఉద్యోగాలను మరి ప్రభుత్వ కంపెనీలలో పనిచేసే అవకాశాలు వస్తూ ఉంటాయి కానీ దానికి భిన్నంగా సింగరేణిలో అప్రెంటిషిప్ చేస్తే విద్యార్థులను హమాలీ కూలీల కన్నా అద్వాన్నంగా చూస్తున్నారు బురద పని ఇటికలు మోహించడం గొర్రెలు కట్టించడం ఏ పనైనా సరే చేపిస్తున్నారు అసలు చదువుకున్న దానికి ఇక్కడ అప్రెంటిస్షిప్ కి సంబంధమే లేదు శుక్రవారం అప్రెంటిస్ నేర్చుకునే విద్యార్థులు అమాలి పని చేశారు సిమెంట్ బస్తాలు లారీల నుండి గోడౌనుకు డౌన్లోడ్ చేయించారు సేఫ్టీ డిపార్ట్మెంట్ కు అప్రెంటిస్ విద్యార్థులకు సంబంధమే లేదు కానీ సేఫ్టీ డిపార్ట్మెంట్ కి ఎలా చేస్తూ వారి చేత వెట్టి చాకిరి చేస్తున్నారు సిమెంట్ బస్తాలు మోహిస్తున్నారు

# చేసిన సేవలకు గుర్తింపు ఫలితం డాక్టరేట్

## ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి చెన్నై ఆధ్వర్యంలో తాళ్లూరి తిరుణ హరిబాబు అందజేత





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రంకు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి (ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనం నుంచి పడ్డ కష్టాలు తనను ఉన్నత గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చానన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీవీస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## గిరిజన ఆశ్రమపాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి: ఐటిడిఎ పిడి చిత్ర మిశ్రా



మహబూబాబాద్(ప్రశ్న న్యూస్) గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపబడుచున్న ఆవుమపాఠశాలలు, వసలు గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రధానోపాధ్యాయులు, డిప్యూటి వార్డేన్లు, ఇంజనీరింగ్ అదికారులతో సమన్వయం చేసుకొని, పాఠశాల లోని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా, అన్ని సౌకర్యాలు సమకూర్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, దీనికి హెడ్ మాస్టర్, వార్డెన్ లు ప్రత్యేక బాద్యతలు తీసుకోవాలిని ఐటీడీఏ . ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి, టాయిలెట్ల డైనింగ్, రూఫ్, కాంపౌండ్ వాల్, మైనర్, మేజర్ రిపేర్లు వెంటనే మరమ్మత్తులు చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం, హెచ్.ఎం. కోటేశ్వరి, ఇంజనీరింగ్ అదికారులు పాల్గొన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**- కలెక్టర్ శ్రీ హర్ష**



పెద్దపల్లి(ప్రశ్న న్యూస్) క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని కలెక్టర్ శ్రీ హర్ష అభినందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగింది, అప్పటి నుండి ఆమె అప్పెండిక్స్ తో బాధ పడుతుంది , ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పెండిక్స్ అని చెప్పడము జరిగింది.ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగింది, వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని, ఏప్రిల్ 26న డా. సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా. అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా. కె.శ్రీధర్, సూపరింటెండెంట్, డా. స్వాతి, డా. భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం

**- మంత్రి నారాయణ**



నెల్లూరు ( ప్రశ్న న్యూస్) నగరంతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ%శీ% పని చేస్తున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

నెల్లూరు నగరంలోని 9 వ డివిజన్ రాయపాలెం లో అభివృద్ధి చేసిన అంబేద్కర్ పార్క్ ను పునః ప్రారంభించిన మంత్రి నారాయణ అనంతరం సంతపేట లోని చేపల మార్కెట్ ను పరిశీలించి అక్కడి దుకాణాదారులతో వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం చేసే అభివృద్ధిని తర్వాత వచ్చే ప్రభుత్వాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సొమ్ముతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో తిరిగి ఆయా అభివృద్ధి కార్యక్రమాలను వరుస క్రమంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రీన్ కార్పొరేషన్ ద్వారా నగరాలు, పట్టణాల్లో పార్కులు, సెంట్రల్ డివైడర్లు, కాలువలు, పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. నెల్లూరు నగర శాసనసభ్యునిగా అభివృద్ధి కి మాస్టర్ ప్లాన్ ప్రకారం నగరంలోని 46 పార్కులలో, 54 పాఠశాలల్లో ప్లే, జిమ్ ఎక్విప్మెంట్ ను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ మైదానం ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇదే విధమైన అభివృద్ధిని రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కేంద్రాల్లో చేస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా రెండు రూపాయలకే 20 లీటర్ల త్రాగునీటిని అందిస్తూ ప్రతి రోజు మూడు లక్షల లీటర్ల త్రాగునీటిని అందిస్తామన్నారు. నెల్లూరు నగర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడి ఆర్థికంగా కుదురుకునేందుకు వారికి అవసరమైన షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. గతంలో లాటరీ ద్వారా సంతపేట లోని చేపల షాపులు కేటాయించామని, వాటిని నిశితంగా పరిశీలించామని, ఖాళీ గా ఉన్నచోట ఇతరులకు కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే

దుకాణదారుల కోరిక మేరకు ప్రత్యేక కరెంటు మీటర్లను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనురాధ స్థానిక నాయకులు విజయభాస్కర్ రెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన: జిల్లా కలెక్టర్



పార్వతీపురం( ప్రశ్న న్యూస్ ) విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషి ఫలితమే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 93.90 శాతంతో రాష్ట్రంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలిపిందని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను వరుసగా మూడవ సారి తొలిస్థానంలో నిలిపినందుకు విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో మంచి విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించడంలో జిల్లాలో ఉపాధ్యాయులు బాగా పనిచేశారని ప్రసంశించారు. మై స్కూల్ - మై ప్రైడ్ ద్వారా మండల ప్రత్యేక అధికారులు తీసుకున్న చొరవ, ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలిగారని గుర్తుచేశారు. వినయం, కష్టపడే మనస్తత్వం, ఆలోచన ఇక్కడి విద్యార్థుల సొంతం అని కితాబిచ్చారు. నిబద్దతతో జిల్లా విద్యార్థులు రాణిస్తున్నారని, అలాగే ఉద్యోగాల్లో కూడా జిల్లావాసులు రాణిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. అంతకుముందు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు 592 మార్కులు సాధించిన పెద్దపూడి తేజస్వి, 591 మార్కులు సాధించిన తుంబలి చికీర్ష లకు, 590 మార్కులు వచ్చిన జి.జగదీశ్ లకు, విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు కలెక్టర్ పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు. తల్లితండ్రులు నిరక్షరాస్యులు అయినప్పటికీ ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహమే తమకు ఇన్ని మార్కులు రావడానికి కారణమని, ఇది ఉపాధ్యాయులకు ఇచ్చే గురుదక్షిణగా భావిస్తున్నట్లు విద్యార్థులు మనోగతాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా విద్యాశాఖాధికారి రమాజ్యోతి, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఆర్. తేజేశ్వరరావు,విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎన్.తిరుపతి నాయుడు, ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ప్రిన్సిపాల్స్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించవచ్చు. కలెక్టర్ సంతోష్



గద్వాల్ (ప్రశ్న న్యూస్) భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ సంతోష్ అన్నారు. గట్టు మండలంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్ర భుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారా నికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గట్టు తహసీల్దార్ సలీముద్దీన్, ఎంపీడీఓ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల ప్రాణదాతలుగా పశు వైద్యుల సేవలు అభినందనీయం

**- కలెక్టర్ తమీమ్ అన్సారియా**



ఒంగోలు( ప్రశ్న న్యూస్ ) ఎన్టిఆర్ కళాక్షేత్రం నందు జరిగిన ప్రపంచ పశువైద్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఈనెల 22న ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు పంపిన సందేశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి మూగ జీవాలకు వైద్య సేవలు అందిస్తున్న పశు సంవర్ధక శాఖ సిబ్బందికి ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని తెలుపుతున్నట్లు అన్నారు. మానవాళికి ప్రత్యక్షంగానే ఉపయోగపడే మూగ జీవాలకు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. పశువులకు వైద్య సేవలతో పాటు పశువుల నుంచి సోకే జూనోటిక్ వ్యాధుల నివారణలో పశు వైద్యులు ప్రధానపాత్ర పోషిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా ఒక విజన్ డాక్యుమెంట్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. బేబీ రాణి, పశు సంవర్ధక శాఖకు సంబంధించి వైద్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మధిర(ప్రశ్న న్యూస్) మండలం పరిధిలోని చిలుకూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం కోసం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగింది . మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర మండల తహసిల్దార్ రాంబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ కృష్ణ పతేపరపు సంగయ్య మువ్వా వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావిరాల సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కోట దేవిడ్, సునీల్, జీవరత్నం, సువర్ణ, నందిని, ఆంజనేయులు, రాంబాబు సెక్రటరీ కొండలరావు, ఏపిఎం శ్రీనివాసరావు, ఏఈఓ సుష్మ, ఏవో సాయి, దీక్షిత్, షేక్ బాషా, దూదేకుల జానీ మొదలగు వారు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి అత్యున్నత మార్కులు సాధించిన ఒమేగా మెగా జూనియర్ కళాశాలల విద్యార్థులు

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఇటీవల ప్రకటించిన జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపులలో అగ్ర భాగాన నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాలల వైస్ చైర్ పర్సన్ కసిరెడ్డి మాలతి రెడ్డి హబ్సిగూడ లోని కాలేజీ ప్రాంగణంలో శుభాకాంక్షలు తెలుపుతూ, వారి తల్లిదండ్రులకు, కళాశాలల అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. వేల మంది విద్యార్థులు కలిగి ఉన్న కార్పొరేట్ కళాశాలల కంటే తక్కువ మంది విద్యార్థులతో కార్పొరేట్ కళాశాలల మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో బి. చరణ్ రెడ్డి మరియు వీ.కౌశిక 470 మార్కులకు గాను 466 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగవ స్థానం,బైపిసి మొదటి సంవత్సరంలో కె. ఆలియా టాసనిమ్ మరియు టి. వజ్రేశ్వరి 440 మార్కులకు గాను 433 మార్కులతో రాష్ట్రస్థాయి ఐదవ స్థానం, ఎంఈసి విభాగంలో మహిమ ప్రియ 492 మార్కులతో రాష్ట్రస్థాయి మూడవ స్థానం, సిఈసీ విభాగంలో ప్రియాంక చవ్ దారి రాష్ట్రస్థాయి మూడవ స్థానం సాధించారు అదేవిధంగా రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కొమ్మి వెంకట సాయి దేవాన్ష్ 991 మార్కులు,బైపిసి లో కే. మెదస్వి 986 మార్కులు, ఎం ఇ సి విభాగంలో ఎం.సుప్రియ 964 మార్కులు సీఈసీ విభాగంలో ఎం. మనిషా చౌదరి 984 మార్కులతో రాష్ట్రస్థాయిలోనే మొదటి ఐదు స్థానాలలో నిలవడం జరిగింది. వీరితో పాటు చాలామంది విద్యార్థులు మంచి మార్కులతో అత్యధిక ఉత్తీర్ణ శాతాన్ని కనబరిచారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నన్నూరి సీతారాం రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడానికి కారణమైన కళాశాలల యాజమాన్యానికి ధన్యవాదములు తెలియజేశారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ కు ఘన సన్మానం

**- వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నీరజ కు శనివారం వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, ఉపాధ్యక్షుడు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సభ్యులు నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, జక్కుల పద్మ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి సెస్ కృషి చేస్తోంది

**- సెస్ ఉద్యోగులకు అండగా ఉంటాం**

**- చందుర్తి సెస్ డైరెక్టర్ : పొన్నాల శ్రీనివాసరావు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం,చందుర్తి మండల సెస్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు తెలిపారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లైన్మెన్ గిరి రాములు సుమారు 20 సంవత్సరాలుగా సెస్‌లో విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతిచెందారు.మృతుని కుమారుడు విజేందర్‌కు అసిస్టెంట్ హెల్పర్ పోస్టుకు నియామక పత్రాన్ని సెస్ కార్యాలయంలో శనివారం అందజేశారు.ఈ సందర్భంగా చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి సెస్ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, ఉద్యోగులకు అండగా ఉంటామని అన్నారు.ఈ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు పొన్నాల శ్రీనివాసరావుకు మృతుని కుమారుడు,అసిస్టెంట్ హెల్పర్ విజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్, 1104 యూనియన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, దేవయ్య, బాబు, రమేష్, శంకరయ్య, తులసిరాం, శివప్రసాద్, ఇతర సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని ఉరితీదాం, దేశాన్ని కాపాడుదాం:సోమ




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఉగ్రవాదాన్ని అంతం చేయడమే దేశం ముందు ఉన్న పెద్ద సవాల్! మనదేశంలో ఉన్న అన్ని పార్టీలు ఏకమై ఉగ్రవాదుల కుట్రలను తిప్పి కొట్టాలని సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి తెలిపారు.జమ్మూ కాశ్మీర్ బైసరన్ వ్యాలీలో గల పహల్గాంలో ఉగ్ర దాడిని ఖండిస్తూ బోయిన్ పల్లి మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు, గుమాస్తాలు,హమాలీలు తదితరులు పాల్గొని దేశ భక్తిని చాటుకున్నారు.అలాగే ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.మార్కెట్ లో ర్యాలీగా బయలుదేరి అందరూ కలిసి జై భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు.సోమ దేవేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూఆర్టికల్ “370”రద్దు చేసిన తర్వాత ఇప్పుడిప్పుడే స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు.భారత దేశం దినదినాభివృద్ధి చెందుతూ, ప్రపంచంలో ఉన్న పెద్ద దేశాల జాబితాలో మన దేశం ఉండడం చూసి ఓర్వలేక ఉగ్రవాదుల ముసుగులో పాకిస్థాన్ చేస్తున్న అరాచకానికి పెద్ద మూల్యం చెల్లించాల్సి సమయం త్వరలోనే ఉందన్నారు సోమ.అదిగాక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో మేము సైతం అంటూ అందరూ కలిసి జై భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎంసి శ్రీనివాస్ ఎంఆర్టీ రాజు అంజి శ్రీను ,గట్టయ్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షలో సత్తాచాటిన గూడూరు వాసి డా.పర్వత కీర్తి కుమార్



గూడూరు ( ప్రశ్న న్యూస్) గూడూరు పట్టణం కర్ణాలవీధి ప్రాంతానికి చెందిన డా.పర్వత కీర్తి కుమార్ దేశ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటాడు.శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించాడు.ప్రస్తుతం కీర్తి కుమార్ గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. దీనితో ఆయన తల్లిదండ్రులు,బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఒక్క సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానం

**- భద్రతకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో సీసీ కెమెరాల ప్రారంభం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో శనివారం జరిగిన నూతన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల ద్వారా పట్టణం, పరిసర ప్రాంతాల్లో భద్రతను పెంచే దిశగా కీలక అడుగులు వేయడం కావ్యంగా పేర్కొన్నారు. “వేములవాడ పట్టణం పటిష్టమైన నిఘా వ్యవస్థతో సమృద్ధిగా ఉండాలి,” అని ఆయన అన్నారు. “పోలీసుల కృషితో ప్రజల భద్రత పెరిగిపోతుంది. గతంలో బాలిక కిడ్నాప్ కేసులో మూడు రోజుల్లో కేసు ఛేదించడం, ఈ కెమెరాలు బాగా సహాయపడతాయని,” వివరించారు.



### - సీసీ కెమెరాలు: భద్రతకు నూతన దిశ

ఒక్కో సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని ఆది శ్రీనివాస్ చెప్పారు.
15 రోజుల పాటు ఫుటేజ్ నిల్వ చేసేందుకు సౌకర్యం కల్పించబడింది.
వేములవాడలో మరిన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

### - పోలీసులకు ముఖ్య సూచనలు

ఫ్రెండ్లీ పోలీసింగ్: “పోలీసులు ప్రజలతో కలిసి ఉండాలి. ప్రతి పిర్యాదుని గౌరవంతో తీసుకోవాలి.”
**పిటిషన్ల ప్రకారం పని:** “పిటిషన్లు మార్పులు చేయకుండా రాయాలి.”

### - భవిష్యత్ ప్రణాళికలు

**రుద్రంగి పోలీస్ స్టేషన్:** రూ. 2.50 కోట్లు మంజూరి.
**మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు:** వేములవాడలో అవసరమని అన్నారు.



మోడల్ పోలీస్ స్టేషన్: భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సభలో ప్రస్తావించారు.

### - మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు

“గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మేము ముందుకు సాగుతున్నాం,” అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు.

### -అభివృద్ధి పై కృషి

“రాజన్న ఆలయ అభివృద్ధికి అవసరమైన అనుమతులను త్వరలో పొందుకుంటాం,” అని తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో 113 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

“భద్రతను మెరుగుపర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి. మీ సహకారం తప్పనిసరి,” అని విప్ ఆది తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తో పాటుగా రాజన్న ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, తదితర పోలీసు అధికారులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు.. ఇంటర్నేషనల్

**- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**- ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లు కాదు.. రూ.10 వేల కోట్లకు పైనే అన్న ఎమ్మెల్యే**

**- అధికారిక సేల్ తగ్గించి అక్రమంగా అమ్మేసి వేల కోట్లు దోచేశారని ఆరోపణ**

**- అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను జగన్ సర్కార్ అనుమతించలేదని ఆరోపించారు. ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లకు పరిమితం కాలేదని, రూ.10 వేల కోట్లకు పైనే అని అన్నారు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కొంపముంచిందని, 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టిందని గుర్తు చేశారు. ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయన్నారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదని తెలిపారు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయని, కానీ లక్షల క్రేట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయినట్లు లెక్క చూపించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టుమెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టిలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారని ఆరోపించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి చెందిన మెక్ డోవెల్ డిస్టిలరీ మూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టిలరీలను అడ్డంగా మూసేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులుబాటును కూడా తొక్కేశారని, తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారని... జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. ఐఎస్ఐ గుర్తింపు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్.జీ.ఎస్ లేబరేటరీ జగన్ ప్రభుత్వం విక్రయించిన సొంత మద్యం బ్రాండ్లపై సంచలన విషయాలను బయటపెట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోఫులరిక్ యాసిడ్, డైఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చిందన్నారు. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతారని స్పష్టంగా నివేదికలు ఉన్నాయని తెలిపారు. ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది మంచాన పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి



జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాలను తీసేయడం దుర్మార్గమన్నారు. కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుందని, డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. బ్రాండ్ ను బట్టి క్రేట్(48 బాటిల్స్) కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారని, అనఫిషియల్ సేల్ తో ఒక్కో క్రేట్ కు రూ.10 వేల వరకు ఆర్జించారని తెలిపారు.
నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది.. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలని ఆయన కోరారు. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని, వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలని ప్రశ్నించారు. క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్ రెడ్డి రైట్లు, లెఫ్టులు ఎవరైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్ చేశారు. మధ్యలో లక్షల క్రేట్ల మద్యం సేల్ ఎందుకు తగ్గిపోయిందో సమాధానం చెబుతారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి కల్తీ మద్యం పోసి ప్రాణాలు తీయడం క్షమించరాని నేరం అన్నారు.

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

**- భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం**

**- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**- దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న పేదల ప్రభుత్వం**

**- సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం**

**- ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం**

**- ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు**

ఇల్లందు ( ప్రశ్న న్యూస్ )ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపం, ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు రెవెన్యూ వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 పై అవహన కల్పించారు, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,
రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు. గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారు, ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు, దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు, అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు, ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు.ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహామూర్తి, ఏడీఏ




ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్లు బి.విజయ, శారద, ఎంపిడిఓలు విజయలక్ష్మి, మంగమ్మ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, దుర్గప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్న

# కమెడీయన్.. ఆశ్చర్యంలో ఫ్యాన్స్



ఇటీవలి కాలంలో చాలా మంది సినీ సెలబ్రిటీలు పొలిటికల్ ఎంట్రీ ఇస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు కమెడీయన్ సునీల్ కూడా పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఈ విషయం తెలిసి అందరు అవాక్కవుతున్నారు. వివరాలలోకి వెళితే సునీల్ కమెడీయన్‌గా, హీరోగా అదరగొట్టిన విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో నటుడు సునీల్ సీరియస్ పాత్రలు చేస్తూ మెప్పిస్తున్నాడు. గత ఏడాదే 11 సినిమాలతో ప్రేక్షకులని అలరించాడు. ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతోనూ అలరించాడు. -రామం రాఘవం-మ్యాడ్ స్క్వేర్- చిత్రాలతో మెప్పించాడు. కొన్ని కొత్త ప్రాజెక్ట్‌లు కూడా సైన్ చేసినట్టు తెలుస్తుంది. ఇప్పుడు సునీల్ రాజకీయ పాత్రలలోను నటించి మెప్పించడానికి రెడీ అవుతున్నాడు. పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్న సునీల్ అనే టైటిల్ చూసి కాస్త కంగారు పడి ఉండారు. కాని ఆయన రియల్ లైఫ్‌లో కాదు, రీల్ లైఫ్‌లో పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నారు. ఇంతకీ ఏంటా సినిమా? అనేది చూస్తే.. దళపతి విజయ్ కథానాయకుడిగా కోలీవుడ్ లో వినోద్ దర్శక త్వంలో %-%జననాయగన్%-% చిత్రం రూపొందుతుంది. విజయ్ రాజకీయంగా ఎంట్రీ ఇచ్చిన నేపథ్యంలో ఆయన చేస్తున్న తొలి పొలిటికల్ చిత్రం ఇది. రానున్న ఎన్నికలని దృష్టిలో పెట్టుకొని విజయ్ ఈ చిత్రం చేస్తున్నాడు. ఇందులో విజయ్ రాజకీయ నాయకుడి పాత్ర పోషించనుండగా, ఆయనతో పాటు మరికొంత మంది రాజకీయ నాయకుల పాత్రలు పోషిస్తున్నారు. వారంతా తమిళ నటులే. అయితే ఓ తమిళ రాజకీయ నాయకుడి పాత్రలో నటించే అవకాశం సునీల్ కి దక్కడం చర్చనీయాంశంగా మారింది. సునీల్‌ది చిత్రంలో విజయ్‌కి ప్రత్యర్థి పాత్ర అంటున్నారు. సునీల్ ఆహార్యం, వైట్ అండ్ వైట్ గెటప్ ఇంట్రెస్టింగ్ ఉంటుందంటున్నారు. మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో తెలియదు కాని ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. గతంలో ఎప్పుడు సునీల్ ఇలాంటి తరహా పాత్ర పోషించింది లేదు. కోలీవుడ్ లో సునీల్ అరుదైన ఛాన్స్ అందుకుంటున్నాడు.



## పహల్గామ్ ఉగ్రదాడిపై

# స్పందించిన కాజల్ అగర్వాల్

జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ నరమేధంలో 26 మరణించారు. ఇక ఉగ్రదాడి అనంతరం దేశంలో పరిస్థితులు ఉత్కంఠగా మారిన విషయం తెలిసిందే. అయితే ఘటన అనంతరం పలు ప్రాంతల్లో మత ఘర్షణలు చెలరేగడంతో పాటు సోషల్ మీడియాలో హిందు వర్సెస్ ముస్లింలుగా విడిపోయి.. గొడవలు పెట్టుకుంటున్నారు. తాజాగా ఈ వివాదంపై స్పందించింది నటి కాజల్ అగర్వాల్.

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి హిందూ వర్సెస్ ముస్లిం గొడవ కాదని, విద్వేషాలు రెచ్చగొట్టేవారు కోరుకునేది కూడా అదేనని నటి కాజల్ అగర్వాల్ అన్నారు. ఇది ఉగ్రవాదం వర్సెస్ మానవత్వం అని ఆమె స్పష్టం చేశారు. భారతీయులను ఒక ప్రత్యేకమైన వర్గం పేరుతో వేరు చేయవద్దని ఆమె తన సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. వేర్పాటు భావం భయాన్ని పెంచుతుందని, మరింత వ్యతిరేక భావాలకు దారితీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. "మనమంతా ఒకే చైతన్యం, ఒకే జాతి" అని కాజల్ అగర్వాల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# అకాలి (ఆహా) మూవీ రివ్యూ!



కోలీవుడ్ కూడా హారర్ థ్రిల్లర్ జోనర్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావడంలో పోటీ పడుతూ ఉంటుంది. కథాపరంగా .. సాంకేతిక పరంగా ఎంతమాత్రం తగ్గకుండా ఆడియన్స్ ను అలరించడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. అలా తమిళంలో రూపొందిన సినిమానే 'అకాలి'. క్రితం ఏడాది మే 31వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ రోజు నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ కథ ఆడియన్స్ ను ఎంతవరకూ భయపెట్టిందనేది చూద్దాం. కథ: ఈ కథ 2016 - 2023 మధ్య కాలంలో నడుస్తుంది. హజామ్ రెహ్మాన్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ఉంటాడు. ఆ సిటీలోని సమాధులను రాత్రి వేళలో తవ్వుతున్నారనీ, శవాలు మాయం చేస్తున్నారనే కేసులు ఎక్కువవుతూ ఉంటాయి. ఇక మరో వైపున డ్రగ్స్ .. చేతబడులు ప్రభావం కూడా ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. మంత్రాలు .. యంత్రాలు .. పుర్రెలు పోలీసులను సైతం భయపెడుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలోనే అనిత అనే యువతి దెయ్యం పట్టినట్టుగా చిత్రంగా ప్రవహిస్తూ ఉంటుంది. జాన్స్ అనే యువతి అదృశ్యమవుతుంది. పోలీస్ ఆఫీసర్ సెల్వన్ కూడా ఏదో ఆవహించినట్టుగా ప్రవర్తిస్తూ, తన భార్యను హత్య చేయడానికి ప్రయత్నిస్తాడు. నగరంలో జరిగిన 6 హత్యలతో, కనిపించకుండా పోయిన జాన్స్ ప్రమేయం ఉందని తెలిసి హజామ్ షాక్ అవుతాడు. ఈ విషయంలో ఫాదర్ (నాజర్) ను కలుసుకున్న అతనికి సరైన సమాధానం మాత్రం దొరకదు.జాన్స్ తో పరిచయమైన దగ్గర నుంచే అనిత ప్రవర్తనలో మార్పు వచ్చిందని ఆమె ఫ్రెండ్స్ యాస్మిన్ .. ఇజా .. గౌతమ్ పోలీస్ ఆఫీసర్ తో చెబుతారు. జాన్స్ వెనుక బలమైన హస్తం ఉందనీ, అతను ఎవరో .. అతని ఉద్దేశమేమిటో తెలుకోవాలని హజామ్ భావిస్తాడు. అందుకోసం అతను ఏం చేస్తాడు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు? జరుగుతున్న సంఘటనల వెనకున్న నేరస్థులు ఎవరు? అనేది మిగతా కథ. విశ్లేషణ: సమాధులు .. శవాలు మాయం కావడం .. డ్రగ్స్ అంటూ ఈ కథ చాలా ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ మూడు అంశాలు ఇంట్రెస్టింగ్ గా అనిపించేవే గనుక, ఏ పాయింట్ పై నడిచినా ఫాలో అయిపోదామని ప్రేక్షకులు నిర్ణయించుకుంటారు. ఆ తరువాతనే అతనికి అర్థమవుతుంది .. ఈ కథలో 'చేతబడి- నరబలి' అనే మరో అంశం కూడా ఉందని. దాంతో ఆడియన్స్ ఈ కథేదో కాస్త గట్టిగానే ఉండేలా ఉందని ఉత్సాహం తెచ్చుకుంటారు. ఈ కథలో ప్రేక్షకులకు దొరికిన ఒకే ఒక ఆధారం ఒక పోలీస్ ఆఫీసర్. అసలేం జరుగుతుందనేది తెలుసుకోవడానికి అతను పరిగెడుతూ ఉంటాడు. ఏదో ఒకటి కనుక్కోలేకపోతాడా అని అతణ్ణి ఆడియన్స్ ఫాలో అవుతూ ఉంటారు. డ్రగ్స్ .. మర్డర్లు .. చేతబడి .. నరబలులు అనే అంశాలు తెరపైకి వచ్చి మాయమవుతూ ఉంటాయి. ఏది నిజం దేనిని నమ్మాలి అనే విషయంలో ఒక క్లారిటీ మాత్రం రాదు. పాత్రలు మాత్రం తెరపై నానా గందరగోళం చేస్తూ ఉంటాయి. కథ ఏదైనా .. అది ఏ కాలంలో జరుగుతున్నా సామాన్య ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేలా క్లారిటీగా చెప్పడమే ముఖ్యం. పాత్రల సంఖ్య పెంచేస్తూ .. సన్నివేశాల నిడివి పెంచేస్తూ వెళ్లడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. గందరగోళంలో నుంచి అసలు కథను వెతికి పట్టుకునే టాస్క్ ప్రేక్షకులకు ఇవ్వకూడదు. సరిగ్గా డిజైన్ చేయని పాత్రలు డీలాపడేలా చేస్తుంటే, పాతకాలం నాటి ట్విస్టులు మరింత నీరుగారుస్తాయి. పనితనం: ఈ కథలో నాజర్ .. జయకుమార్ .. స్వయం సిద్ధ ప్రధానమైన పాత్రలలో కనిపిస్తారు. ముఖ్యమైన పాత్రలు కొన్ని ఉన్నాయి. కానీ వాటిని సరిగ్గా రిజిస్టర్ కూడా చేయలేదు. ఆ పాత్రలను గురించే మిగతా పాత్రలు ఎక్కువగా మాట్లాడుకుంటూ ఉంటాయి. కానీ ఆ పాత్రలు తెరపై కనిపించింది .. ప్రభావం చూపించింది చాలా తక్కువ. గిరి ఫోటోగ్రఫి .. అనీష్ మోహన్ నేపథ్య సంగీతం ఓ మాదిరిగా అనిపిస్తాయి. ఇనయవన్ పాండియన్ ఎడిటింగ్ విషయానికి వస్తే, క్లైమాక్స్ తో సహా ట్రిమ్ చేయవల్సిన సన్నివేశాలు చాలానే కనిపిస్తాయి.అలాగే కీలకమైన సందర్భాలకు సంబంధించిన సంభాషణలు అనువాదంలో సెట్ అయ్యేలా .. అర్థమయ్యేలా లేకపోతే కలిగే ఇబ్బంది, ఈ సినిమా విషయంలోను ఫేస్ చేయవలసి వస్తుంది. ముగింపు: అన్నిరకాల ఇంట్రెస్టింగ్ అంశాలు కలగలసిన కథ అనుకుంటూ .. ఏదో ఒక లైన్ పట్టుకుని వెళ్లిపోదామని ప్రేక్షకులు అనుకుంటారు. కానీ చివరికి వచ్చేసారి 1980ల నుంచి చూస్తూ వచ్చిన ఒక ట్విస్ట్ ఇచ్చేసి, పాత్రలన్నీ మాయమైపోతాయి. ప్రేక్షకుడి పాత్ర మాత్రం తేరుకోవడానికి .. కోలుకోవడానికి కాస్త సమయం పడుతుందంతే.

## ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్‌లో

# శృతి హాసన్.!



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. మరోవైపు మేలో తారక్ కూడా ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడు. మేకర్స్ తారక్‌తో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు సమాచారం. ఈ సీక్వెన్స్ సినిమాకు చాలా ముఖ్యమైనవని సమాచారం. ఇదిలావుంటే ఈ మూవీకి సంబంధించి ఒక వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో శ్రుతి హాసన్ కూడా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చిత్ర బృందం ఇప్పటికే ఆమెను సంప్రదించారని, ఆమె కూడా అంగీకరించారని టాక్ వినిపిస్తోంది. సినిమాలో ఒక ప్రత్యేక గీతంలో శ్రుతి హాసన్ నర్తించనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, ఆమె కథకు కీలకమైన పాత్రలో కూడా కనిపించవచ్చని తెలుస్తోంది. తారక్ పాత్ర మరియు ఆమె పాత్రల మధ్య ముఖ్యమైన సన్నివేశాలు ఉంటాయని సమాచారం. శ్రుతి హాసన్ గతంలో ఎన్టీఆర్‌తో రామయ్య వస్తావయ్య అనే సినిమాలో చేసింది.

## 'మయసభ' వార్తల్లో నిజం లేదు: నాగ చైతన్య టీమ్



అక్కినేని నాగ చైతన్య, విలక్షణ దర్శకుడు దేవ కట్టా కాంబినేషన్‌లో 'మయసభ' అనే పొలిటికల్ డ్రామా తెరకెక్కనుందని, అందులో చైతన్య నటించనున్నారని గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆయన బృందం స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, సదరు ప్రాజెక్టుతో నాగ చైతన్యకు ఎలాంటి సంబంధం లేదని ఆయన టీమ్ తేల్చి చెప్పింది. ప్రస్తుతం నాగ చైతన్య తన పూర్తి దృష్టిని NC24' (వర్కింగ్ టైటిల్) అనే చిత్రంపైనే కేంద్రీకరించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అభిమానులు, మీడియా మిత్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. NC24' చిత్రానికి కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. 'విరూపాక్ష'తో మంచి విజయాన్ని అందుకున్న దండు, ఈ చిత్రాన్ని ఒక భారీ మిస్టికల్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన సినిమా కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తించింది. పురాణాల ఛాయలతో కూడిన సాహసోపేతమైన పాత్రలో చైతన్య కనిపించనున్నట్లు పోస్టర్ సూచిస్తోంది. ఈ చిత్రానికి 'కాంతార', 'విరూపాక్ష' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. 'లాపతా లేడీస్' చిత్రంతో గుర్తింపు పొందిన యువ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ఇందులో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్టుతో నాగ చైతన్య సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## రామ్ చరణ్ మైనపు విగ్రహం

# లాంచ్‌కి టైమ్ ఫిక్స్..

చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది.

ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీ కావడం ఖాయం అని అంటున్నారు.ఇక ఇదిలా ఉంటే గ్లోబల్ స్టార్‌గా మారిన రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మే 9న లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో చరణ్ మైనపు విగ్రహాన్ని లాంఛ్ చేయనున్నారు. ఆ తర్వాత ఆ విగ్రహాన్ని శాశ్వతంగా సింగపూర్ టుస్సాడ్స్ మ్యూజియంకు తరలిస్తారు. రామ్ చరణ్‌కి ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రియులు కూడా తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా రామ్ చరణ్‌తో పాటు ఆయన పెట్ డాగ్ రైమ్‌లకు సంబంధించిన కొలతలు, ఫోటోలు, వీడియోలు తీసుకుని ఈ మైనపు బొమ్మను శరవేగంగా తయారు చేశారు.ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి సంబంధించి సూపర్ స్టార్ మహేష్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రెబల్ స్టార్ ప్రభాస్ విగ్రహాలను టుస్సాడ్స్‌లో ఏర్పాటు చేశారు. ఇప్పుడు మెగా హీరో రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరుతుండడం అందరిని ఆనందింపజేస్తుంది. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది అనే సినిమాతో బిజీగా ఉన్నాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతుండగా, ఇందులో హీరోయిన్ జాన్వీ కపూర్ నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, మీర్జాపూర్ ఫేం దివ్యేందు, సీనియర్ నటుడు జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు వచ్చే ఏడాది మార్చి 27న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఘనంగా ప్రపంచ పశువైద్య దినోత్సవం.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా వెటర్నరీ కార్యాలయంలో ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా జిల్లా పశువైద్య ఉద్యగుల అధ్యక్షుడు బి గోపాల్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులపై మూగ జంతువులపై కఠినంగా వ్యవహచరింవద్దని అన్నారు. పశు సంరక్షణ కాపాడాలని సూచించారు. మానవాళి కోసం పశువుల మనకు ఆధారమనిన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య కార్యవర్గం ఫజల్ శివాజీ, సల్లవద్దున్, సతీష్, సురేష్, నవీన్, రాకేష్ , భూపతి, టౌన్ ఏ డి వెంకటేష్ కార్యాలయ సిబ్బంది యాదయ్య అజహర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయంతం చేయాలి

### కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోదావరి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నేడు వరంగల్ ఎల్కతుర్తి సభనువిజయవంతం చేయాలని కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరములు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న ఏర్పడిన తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించబోతున్నామని కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోదావరి తెలిపారు, ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు.

## గ్రామ పంచాయతీకి సీఎం, శాసనసభ్యుల చిత్రపటాలు అందజేత



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నెలకొల్పేందుకు,గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ల చిత్రపటాలను శనివారం కాంగ్రెస్ పార్టీ తడగొండ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగరి కేశవరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్, నాయకులు మండల శ్రీనివాస్, నరేష్, రఫీ, భూమేష్, వివేక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉయ్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజోత్సవ సభకు గులాబీ శ్రేణులు భారీగా తరలిరావాలి

**- అర్బన్ మండల బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు**

**- కొమిరె వెంకటసాయి గౌడ్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభను ఉద్యమ స్ఫూర్తితో ఘనంగా విజయవంతం చేయాలని వేములవాడ అర్బన్ మండలం యువజన నాయకులు కొమిరె వెంకటసాయి గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ, గడచిన పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రానికి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపలో మంచి ఫలితాలు అందించాయని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త, గులాబీ శ్రేణి సభ్యుడు ఉద్యమ భావంతో పాల్గొని సభను విజయవంతం చేయాలని కొమిరె వెంకటసాయి గౌడ్ కోరారు.

## "కన్సర్న్ ఇండియా ఫౌండేషన్" ఆధ్వర్యంలో హై స్కూల్లో టాయిలెట్ నిర్మాణ పనులు ప్రారంభం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కన్సర్న్ ఇండియా ఫౌండేషన్" ఆధ్వర్యంలో విద్యార్థులు సౌకర్యార్థం టాయిలెట్ (మరుగుదొడ్లు) నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కన్సర్న్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్,వేణుగోపాల్, వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం,తదితర గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కన్సర్న్ ఇండియా ఫౌండేషన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సమాజాన్ని విస్మరించి పాలన చేస్తుండ్లు...

- **జేఎన్‌టీయూపై మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలే**
- **అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
- **పిల్లలు భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచించాలి**
- **మానిఫెస్టోను నమ్మే ప్రజలు అవకాశం ఇచ్చిండ్లు**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మంథని ( ప్రశ్న న్యూస్) అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాజాన్ని విస్మరించి ప్రజాపాలన పేరుతో మోసం చేస్తూనే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గత వారం రోజులుగా రామగిరి మండలం సెంటనరీకాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షకు ఆయన మద్దతు తెలుపుతూ శనివారం దీక్షశిభిరాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ కళాశాలలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జేఎన్‌టీయూలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యను అభ్యసించి నిబంధనల ప్రకారమే పరీక్షలు రాసి వచ్చారే కానీ అనామకంగా రాలేదన్నారు. వివిధ కళాశాలలో 1100 మంది ఉన్నారని వారిని నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకూడదన్నారు. వివిధ కళాశాలల్లో సుమారు మూడువేలకు పైగా ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను నమ్మి ఉద్యోగులు, ప్రజలు అవకాశం ఇచ్చారనే విషయాన్ని గుర్తించాలన్నారు. అయితే ఇప్పటి వరకు మానిఫెస్టోలో ఒక్కటి కూడా అమలుచేయలేదని, కనీసం ఉన్నతంగా చదువుకున్న వారి భవిష్యత్ గురించైనా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు తమ హక్కుల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చేస్తుంటే కళాశాలలో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని, వారి భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంథని ఎమ్మెల్యే ఒక విద్యావంతుడిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలపై స్పందించాలని అన్నారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యేను నమ్మారని, అయితే మానిఫెస్టో ప్రజల ఆకాంక్ష, నమ్మకం నెరవేర్చేలా లేదన్నారు. ప్రజలను విస్మరించి మోసం చేసే మానిఫెస్టోగా గుర్తింపు పొందే అవకాశం ఉందని, అలా జరుగకుండా ప్రభుత్వం, పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు తీరే వరకు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

# తండ్రి కొడుకుల హాయాంలో ఒక్క బ్రిడ్జి కట్టలే...

- **పీవీ బ్రిడ్జికి రిపేరు చేయించలేని దుస్థితి ఎమ్మెల్యేది**
- **16నెలలైనా ఓడేడ్ వంతెనకు తట్టెడు మట్టి తీయలే**
- **అవసరం లేని చోట రూ.300కోట్లతో బ్రిడ్జి మంజూరు**
- **ఐదేండ్లలో మంథని అభివృద్ధి ప్రణాళిక చెప్పని మంత్రి**
- **ప్రజల అవసరాలను గుర్తించని మంథని ఎమ్మెల్యే**
- **అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి రిపేర్లు పూర్తి చేయాలి**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మంథని ( ప్రశ్న న్యూస్) 40ఏండ్లు నియోజకవర్గాన్ని పరిపాలన చేసిన తండ్రి కొడుకుల హాయాంలో ఒక్క బ్రిడ్జి నిర్మాణం చేయలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం అడవిసోమన్‌పల్లి సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఆనాడు స్వర్గీయ పీవీ నర్సింహరావు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అడవిసోమన్‌పల్లి మానేరుపై వంతెన నిర్మించారని అన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన తండ్రి కొడుకులు ఒక్క వంతెనను తీసుకురాలేదన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా రెండు బ్రిడ్జిలుమంజూరు చేయించామని, ఒక్కటి ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాగా మరొకటి ఓడేడ్ వద్ద నిర్మాణంలో ఉందన్నారు. తాను అనేక మార్లు తండ్రి కొడుకుల పాలనలో ఒక్క బ్రిడ్జి కట్టలేదంటే పేరుకోసం తన సామాజికవర్గానికి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ కోసం రూ.300కోట్లతో అవసరం లేనిచోట బ్రిడ్జిని తీసుకువచ్చారని అన్నారు. ఆ రూ.300కోట్ల నిధులతో మంథని మండలం ఆరెంద మానేరు లేకపోతే అడవిసోమన్‌పల్లి వద్ద మరో బ్రిడ్జి నిర్మిస్తే అద్భుతంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి 16నెలలు గడుస్తున్న సోమన్‌పల్లి బ్రిడ్జి దయనీయ స్థితిలో ఉండటం విడ్డూరమని, కనీసం మరమ్మత్తులు చేయించలేని దుస్థితిలో మంత్రి ఉన్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాలు తీర్చకుండా ఇంత పెద్ద పదవిలో ఉండి ఏ ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని సింగపూర్, జర్మనీ తరహాలో అభివృద్ధి చేస్తామని, ఏఐ ద్వారా అనేక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి, మంత్రి ప్రగల్బాలు చెబుతున్నారని, మార్పు, అభివృద్ధి ఏమో కానీ ఈ బ్రిడ్జి మాత్రం రిపేరుకు నోచుకోవడం లేదన్నారు. గత 25రోజుల క్రితం మరమ్మత్తు పనులు ప్రారంభించి మధ్యలోనే అపివేయడంతో వాహనదారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ఎమ్మెల్యే, ఆయన సోదరులు ఈ బ్రిడ్జిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారని, కనీసం ప్రజల ఇబ్బందులను కూడా పట్టించుకోరా అని ఆయన అన్నారు. మంత్రి పదవి వస్తే ఎంతో అబివృద్ధి జరుగుతుందని, అనేక ప్రయోజనాలు ఉంటాయనుకుంటే చీకట్లోకే నెట్టివేస్తున్నారని ఆయన అన్నారు. సోమన్‌పల్లి బ్రిడ్జికి రిపేరు చేయకపోగా ఓడేడు బ్రిడ్జి వద్దకు వెళ్లి పనుల్లో నాణ్యతపై విచారణ చేయిస్తామని, బాధ్యులతపై చర్యలు తీసుకుంటామని మాట్లాడిన మంత్రి 16 నెలలు గడుస్తున్న తట్టెడు మట్టి తీయలేదని ఆయన విమర్శించారు. ఇక్కడ మరమ్మత్తులు పూర్తి చేయకపోగా ఓడేడుబ్రిడ్జి పనులు మొదలు పెట్టకుండా అవసరం లేనిచోట రూ.300కోట్ల నిధులు వృధా చేస్తున్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో మానేరు, గోదావరి, ఆలయాలు, అడవులు, భూములు ఉన్న ఈ నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటి వరకు ప్రణాళిక చెప్పలేదని, ఐదేండ్లలో అభివృద్ధి గురించి చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఎక్కడ ఏం అవసరం ఉంటుందనే విషయంపై మంత్రికి అవగాహన లేదని అర్థం అవుతోందని, కేవలం ప్రజలను గొర్రెల్లా ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, నోట్ల కట్టలతో ఓట్లు వేయించుకోవచ్చనే ఆలోచన ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి మరమ్మత్తు పనులను పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదానికి గట్టి వ్యతిరేకత -దస్తావేజు లేఖరుల నిరసన

**- మృతుల కుటుంబాలకు సంఘీభావం- విధుల బహిష్కరణ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, వేములవాడ దస్తావేజు లేఖరులు శనివారం తమ విధులను బహిష్కరించారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక టూరిస్టులకు సంఘీభావం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు చేట్టిపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ, "అమాయకులను పిచ్చి



దాడులతో హతమార్చడం మానవత్వాన్ని మంటగలిపే ఘోరమైన చర్య. భారతదేశంలో టెర్రరిజానికి తావు లేదని, ఇటువంటి ముష్కర శక్తులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా ఎదుర్కొని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కట్టడి చర్యలు తీసుకోవాలి," అన్నారు. అలాగే, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకొని, భారతీయుల రక్షణకు దేశమంతటా ఐక్యత అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, రాజయ్య, కల్లపెల్లి శేఖర్, లింగాల సుదర్శన్, పంపరి నాగరాజు, ఎర్రం సంతోష్, క్రాంతి, భరత్, జలంధర్, సృజన్, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి పట్ల బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

**- మృతులకు కొవ్వొత్తులతో నివాళి**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ వేములవాడలో శనివారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు నేతృత్వంలో వేములవాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్




పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, "అమాయకులపై ముష్కరుల దాడి మానవతకు మచ్చగా చేస్తోంది. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం," అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఉగ్రదాడి వెనుకున్న దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద సంస్థలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, దేశ భద్రత విషయంలో ఎటువంటి మినహాయింపు లేకుండా కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలీ మహేష్, నరాల శేఖర్, జోగిని శంకర్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఐడియా అట్టర్ ఫ్లాప్

## తార్నాక సిగ్నల్ ఓపెన్ తో నరకయాతన

- హబ్సిగూడ సిగ్నల్ తో అష్ట కష్టాలు, తార్నాక సిగ్నల్ తో సర్వం కష్టాలే
- ట్రాఫిక్ పోలీసులు కష్టాలని తొలగిస్తారా లేక కొనసాగిస్తారా
- మీ ఆలోచనతో ట్రాఫిక్ సమస్యలను తీర్చండి, ఇలా సృష్టించకండి
- తార్నాక సిగ్నల్ ప్రారంభం తో లక్షల ప్రజా సొమ్ము దుర్వినియోగం

(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)





ఈ ఆలోచన ఏ అధికారికి వచ్చిందో లేక ఏ ప్రజాప్రతినిధికి వచ్చిందో కానీ మంచిగా ఉన్న ట్రాఫిక్ ను అస్తవ్యస్తంగా చేశారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాళిక ఊడిపోయిందన్నట్లుగా మారింది అధికారుల ఆలోచన తీరు. సలహాలు ఎంతోమంది ఇస్తారు అవి ఎంతవరకు ఆచరణకు సాధ్యమన్న దానిపై అవగాహన పెంపొందించుకోవలసిన బాధ్యత ఉన్నత అధికారులదే. ఎలాంటి ఆలోచనలు చేయకుండా ఆగమేఘాల మీద తార్నాక చౌరస్తాను ఎవరి ఒత్తిడితో ప్రారంభించారో కానీ ట్రాఫిక్ కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయి. అసలే హబ్సిగూడ సిగ్నల్స్ సమస్యతో సతమతమవుతూ గంటలకొద్దీ సమయం వృధా అవుతుంటే ఆ సమస్యను తీర్చకుండా ట్రాఫిక్ పోలీసులు కొత్త సమస్యను సృష్టించారని వాహనాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తార్నాక సిగ్నల్స్ వద్ద గతంలో ట్రాఫిక్ జామ్ కావడంతో యూటర్న్ ఏర్పాటు చేశారు అప్పటినుండి ట్రాఫిక్ సమస్యకు మంచి గా చెక్ పెట్టారు. చాలావరకు ట్రాఫిక్ సమస్య తీరిపోయింది కానీ యూటర్న్ లు చాలా దూరంగా ఏర్పాటు చేయడంతో సమయం పోతుందని కొంతమంది వాహనదారులు తెలిపారు. దానిని తగ్గించడానికి ప్రయత్నాలు చేయకపోగా ఏదో ట్రాఫిక్ సమస్యను తీరుస్తామన్నట్లుగా సిగ్నల్స్ ను లక్షల ఖర్చు పెట్టి ప్రారంభించారు. ఏమైంది మళ్ళీ సమస్య మొదటికి వచ్చింది సిగ్నల్ వల్ల లాలాపేట్ వైపు సెంటెన్స్ స్కూల్ వరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది. అలాగే ఉప్పల్ రోడ్డు వైపు హెచ్ఎండిఏ కార్యాలయం దాటిపోతుంది. ఇక సికింద్రాబాద్ వైపు మెట్రో స్టేషన్ వరకు జామవుతుంది. ఇక ఓయూ వైపు అయితే పోలీస్ స్టేషన్ వరకు జామ్ కావడంతో వాహనాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని అధికారులు కొత్తగా సృష్టించడం విడ్డూరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి అధికారులకు ఆలోచన లేకపోతే మరి ఉన్నత అధికారులు నెలలకొద్దీ పర్యవేక్షించి ఇలా ట్రాఫిక్ సమస్యను సృష్టించడం ఏమిటని వాహనాధారులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారులు కూడా పప్పులో కాలు వేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తార్నాక, హబ్సిగూడ ట్రాఫిక్ సిగ్నల్స్ ను బంద్ చేసి యూటర్న్లు దగ్గరకు ఏర్పాటు చేస్తే అసలు ట్రాఫిక్ సమస్య ఉండదని ఇంత చిన్న లాజిక్ ను కూడా ఉన్నత అధికారులు అర్థం చేసుకోకపోవడం వాహనాదారుల దౌర్భాగ్యంగా భావిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలను తీర్చవలసిన ట్రాఫిక్ పోలీసులు మంచిగా ఉన్న యూటర్న్ తొలగించి ఇలా మరింత ఇబ్బందులకు గురిచేయడం బాధగా ఉందని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రాఫిక్ జామ్ తో వాహనాల నుండి భారీగా పొల్యూషన్ వస్తుందని దానికి తోడు ఫుట్ పాత్ ఆక్రమణలో పాదాచారులకు మరింత ఇబ్బందిని కలిగిస్తున్నాయని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి వచ్చిందో ఈ ఆలోచన కానీ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బహిరంగంగా ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే తార్నాక, హబ్సిగూడ సిగ్నల్ ను బంద్ చేసి ట్రాఫిక్ జామ్ నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

# పేరుకు భారత్ సమ్మిట్.. ఒక్క భరతుడు రాలేదు

- శాంతి, పెట్టుబడులకు తానే పరిష్కారమని పాల్ వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'భారత్ సమ్మిట్'పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'పేరుకు భారత్ సమ్మిట్, కానీ ఒక్క భరతుడు రాలేదు' అంటూ సదస్సు నిర్వహణ తీరుపై ఆయన పలు ఆరోపణలు చేశారు. ఈ సమ్మిట్ కోసం ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. దాదాపు 200 దేశాల నుంచి అధ్యక్షులు, ప్రధానమంత్రులను ఈ సదస్సుకు ఆహ్వానించారని, అయితే వారిలో ఒక్కరు కూడా హాజరు కాలేదని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, ప్రపంచ ప్రఖ్యాత సెలబ్రిటీలు గానీ, వేల సంఖ్యలో ఉన్న బిలియనీర్లు గానీ ఎవరూ ఈ సదస్సు వైపు కన్నెత్తి చూడలేదని పాల్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి 'భారత్ సమ్మిట్' అని పేరు పెట్టడంపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పేరులో 'భారత్' ఉన్నా, ఒక్క 'భరతుడు' కూడా సదస్సుకు రాలేదని ఎద్దేవా చేశారు. ఇది 'భారత్ సమ్మిట్' కాదని, కేవలం 'కాంగ్రెస్ సమ్మిట్' అని విమర్శించారు. ఇలాంటి సమ్మిట్లతో తెలంగాణ రాష్ట్రాన్ని, దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను 'గ్లోబల్ పీస్ సమ్మిట్' నిర్వహిస్తానని ప్రతిపాదించగా, దానికి రేవంత్ రెడ్డి కూడా అంగీకారం తెలిపారని గుర్తుచేశారు. అందరినీ ఆహ్వానిద్దామని చెప్పిన రేవంత్, ఇప్పుడు ఎవరినీ తీసుకురాలేకపోయారని అన్నారు. తన ఆలోచనను కాపీ కొట్టి, 'పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు' రేవంత్ రెడ్డి వ్యవహరించారని పాల్ మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న సదస్సుకు కొలంబియా దేశానికి చెందిన ఒక మాజీ మంత్రి మాత్రమే వచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్రానికి శాంతి కావాలన్నా, పెట్టుబడులు రావాలన్నా 'పాల్ అన్న' రావాలని, తద్వారా పాలన మారాలని వ్యాఖ్యానించారు.

# భారీగా పాక్ అక్రమ వలసదారులు

- దేశమంతటా భారీగా అక్రమ వలసదారులు
- పాకిస్థానీలను వెనక్కి పంపాలని కేంద్రం ఆదేశం
- అన్ని రాష్ట్రాల్లో మొదలైన సెర్చింగ్ ఆపరేషన్
- గుజరాత్ భారీ ఆపరేషన్లో 1000 మంది గుర్తింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్‌లోని అన్ని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఈ దాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. దాంతో దేశవ్యాప్తంగా అక్రమ వలసదారులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. పాకిస్తానీ పౌరులను వారి స్వదేశానికి తిరిగి పంపాలని కేంద్రం ఆదేశించింది. దీంతో అన్ని రాష్ట్రాల్లో సోదాలు, గుర్తింపు కార్యకలాపాలు జరుగుతున్నాయి. గుజరాత్‌లో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 1000 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### గుజరాత్‌లో భారీ ఆపరేషన్

గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘవి మాట్లాడుతూ, శనివారం తెల్లవారుజామున 3 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అహ్మదాబాద్‌లో 890 మందిని, సూరత్‌లో 134 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో చాలా మంది బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ సరిహద్దు ద్వారా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించి, నకిలీ ధ్రువపత్రాలతో గుజరాత్‌లో స్థిరపడినట్లు గుర్తించారు. "వీరిలో కొందరు డ్రగ్స్, మానవ అక్రమ రవాణా లాంటి నేరాల్లో అనుమానితులుగా ఉన్నారు. ఇటీవల నలుగురు బంగ్లాదేశీయులను అరెస్టు చేసినప్పుడు, వారిలో ఇద్దరు అల్-ఖైదా స్లీపర్ సెల్స్‌తో కనెక్షన్‌లో ఉన్నట్లు తేలింది," అని సంఘవి వెల్లడించారు. అక్రమ వలసదారుల పత్రాలను పరిశీలించిన తర్వాత, వారిని దేశం నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. అలాగే, గుజరాత్‌లో ఉన్న పాకిస్తానీ పౌరులు వెంటనే రాష్ట్రాన్ని వీడాలని, లేనట్లైతే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.

### మహారాష్ట్రలో పాకిస్తానీయుల గుర్తింపు

మహారాష్ట్రలో దాదాపు 5 వేల మంది పాకిస్తానీ పౌరులు ఉన్నట్లు రాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ తెలిపారు. వీళ్ళల్లో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలపై ఉన్నారు. మిగిలిన 4 వేల మంది దీర్ఘకాలిక వీసాలు లేదా సార్క్ వీసాలపై ఉన్నారని తెలిపారు. సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనుల కోసం కొందరు రాష్ట్రంలో ఉంటున్నారని మంత్రి వివరించారు. కొందరు 8-10యేళ్ళుగా భారత్‌లోనే ఉంటున్నారని, వాళ్ళల్లో కొందరు పెళ్ళిళ్ళు చేసుకోగా, మరికొందరు పాకిస్తాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. స్వల్పకాలిక వీసాలపై ఉన్నవారు 27 నాటికి దేశం విడిచి వెళ్లాలని, వైద్య కారణాలతో వచ్చినవారికి ఏప్రిల్ 29 వరకు గడువు ఉందని మహారాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ సూచించారు.

### తెలంగాణలో 230 మంది పాకిస్తానీయులు

తెలంగాణ రాష్ట్రంలో 230 మంది పాకిస్తానీ పౌరులు ఉన్నట్లు డీజీపీ జితేందర్ తెలిపారు. వీరిలో 199 మంది దీర్ఘకాలిక వీసాలపై, 31 మంది స్వల్పకాలిక వీసాలపై ఉన్నారని వెల్లడించారు. స్వల్పకాలిక వీసాలపై ఉన్నవారు అటారీ సరిహద్దు ద్వారా పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. "లీవ్ ఇండియా" పేరుతో కొందరికి నోటీసులు జారీ చేసినట్లు, వైద్య కారణాలతో వీసాలు తీసుకున్నవారికి ఏప్రిల్ 29 వరకు గడువు ఉందని తెలిపారు. గడువు తర్వాత కూడా ఉండే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ హెచ్చరించారు. ఇమిగ్రేషన్ అధికారులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్‌లోనూ సెర్చింగ్

ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న పాకిస్తానీ పౌరులు 27 నాటికి దేశం విడిచి వెళ్లాలని సూచించారు. వైద్య కారణాలతో వచ్చినవారికి ఏప్రిల్ 29 వరకు గడువు ఉందన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తామని, గడువు తర్వాత అక్రమంగా ఉండే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### కేంద్రం కఠిన నిర్ణయం

పహల్గామ్ దాడిలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల (ది రెసిస్టెన్స్ ఫ్రంట్) పాత్ర ఉన్నట్లు భారత్ ఆరోపించింది. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ దాడిని ఖండించకపోవడం, తమకు సంబంధం లేదని చెప్పడంతో భారత్ కఠిన చర్యలకు దిగింది. 1946 ఫారినర్స్ చట్టం సెక్షన్ 3(1) ప్రకారం, పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేసింది. స్వల్పకాలిక వీసాలపై ఉన్నవారు ఏప్రిల్ 27 నాటికి, వైద్య వీసాలపై ఉన్నవారు ఏప్రిల్ 29 నాటికి దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. దీర్ఘకాలిక, దౌత్యపరమైన, అధికారిక వీసాలకు ఈ నిబంధనలు వర్తించవని స్పష్టం చేసింది. అటారీ-వాఘా సరిహద్దును మూసివేస్తూ, పాకిస్తానీ పౌరులకు వీసా సేవలను నిలిపివేసింది.

# అన్ని రకాల భవనాల్లో భద్రతా తనిఖీలు జరగాలి

- భవనాల్లో విద్యుత్ భద్రత అవగాహన సదస్సులో రంగనాథ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధానమివ్వాలని, ముఖ్యంగా భవనాల్లో విద్యుత్ భద్రతను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయంలో 'భవనాల్లో విద్యుత్ భద్రత' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రమాదాల నివారణకు సంబంధించి విద్యుత్, అగ్నిమాపక, పరిశ్రమల వంటి వివిధ ప్రభుత్వ విభాగాలు వేర్వేరుగా కాకుండా, ఒకే వేదికపైకి వచ్చి సమన్వయంతో పనిచేయాల్సిన ఆవశ్యకతను రంగనాథ్ నొక్కిచెప్పారు. తరచుగా సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణం విద్యుత్ వినియోగంలో లోపాలేనని ఆయన గణాంకాలతో సహా వివరించారు. ఇలాంటి దుర్ఘటనలను అరికట్టాలంటే, విద్యుత్ భద్రతా ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, కఠినమైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు సంబంధిత విభాగాల నిపుణులతో కూడిన ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ఈ ఏజెన్సీ కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుండా అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు, నివాస గృహాల్లో సైతం విద్యుత్ వైరింగ్, ఎర్తింగ్ నాణ్యత, వినియోగిస్తున్న విద్యుత్ పరికరాల ప్రమాణాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆయన స్పష్టం చేశారు.

"ఏదైనా దుర్ఘటన జరిగిన తర్వాత విచారణ చేపట్టడం కన్నా, అసలు అలాంటి ప్రమాదాలకు ఆస్కారమే లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ముఖ్యం. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం కూడా అదే" అని రంగనాథ్ తెలిపారు. ఈ సమన్వయ బాధ్యతను హైడ్రాకు చెందిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాగం చొరవ తీసుకుని ముందుకు నడిపించాలని ఆయన సూచించారు.

# కశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఇరాన్..

## ప్రధాని మోదీకి అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్

- జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్
- ప్రధాని మోదీకి ఫోన్ చేసి బాధితుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం
- ఉగ్రవాదానికి ఎలాంటి సమర్థన ఉండదని ఇరు నేతల స్పష్టీకరణ
- ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాడాలని భారత్, ఇరాన్ నిర్ణయయిు
- మోదీని టెహ్రాన్ రావాల్సిందిగా ఇరాన్ అధ్యక్షుడి ఆహ్వానం

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన శనివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఉగ్రదాడి బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాదాన్ని సమర్థించలేమని ఇరు దేశాధినేతలు ఈ సంభాషణలో స్పష్టం చేశారు.

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానికి వ్యతిరేకంగా పోరాడాలన్న తమ ఉమ్మడి సంకల్పాన్ని ఇరు నేతలు పునరుద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. "ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు, బాధితులకు సంతాపం తెలిపారు" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ '%ఠ%' వేదికగా పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదని, మానవత్వంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసి నిలబడాలని నేతలు అంగీకరించినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. పహల్గామ్ దాడి పట్ల దేశ ప్రజల తీవ్ర విచారం, ఆగ్రహాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఈ హింసకు బాధ్యులైన వారిపై, వారికి మద్దతిస్తున్న వారిపై భారత్ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అదే సమయంలో, ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో శనివారం జరిగిన పేలుడులో ప్రాణనష్టం జరగడం పట్ల ప్రధాని మోదీ సంతాపం ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇరు నేతల అభిప్రాయాలను ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం కూడా బలపరిచింది. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారం, సంఘీభావం ఎంతో ముఖ్యమని పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతల కోసం ఉగ్రవాద మూలాలను నిర్మూలించాల్సిన అవసరాన్ని ఇరాన్ అధ్యక్షుడు నొక్కిచెప్పారని తెలిపింది. సమగ్ర సహకారాన్ని బలోపేతం చేసుకునే మార్గాలపై చర్చించేందుకు వీలుగా, వీలైనంత త్వరగా టెహ్రాన్‌ను సందర్శించాలని ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఆహ్వానించినట్లు రాయబార కార్యాలయం తన '%ఠ%' పోస్టులో వెల్లడించింది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588